నేటి దినపత్రిక
# సూర్య
గురువారం
7 డిసెంబర్
2023
పేజీలు 8
గుంటూరు
పల్నాడు





## రాష్ట్రంలోని అభివృద్ధికి చిరునామా
# గురజాల

- అన్ని వర్గాలకు కమ్యూనిటీ హాల్స్
- రూ. కోటితో దాచేపల్లి షాదీఖానా నిర్మాణం
- ఈ నెల 8న ప్రారంభోత్సవం
- అన్ని సామాజిక వర్గాలకు కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం
- అంకమ్మ తల్లి కమ్యూనిటీ హాల్ కోసం రూ. 40 లక్షలు
- గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి వెల్లడి

**దాచేపల్లి, మేజర్ న్యూస్**

అన్ని వర్గాలకు మౌలిక సదుపాయాలు కల్పించడమే కాకుండా వారికి అవసరమైన కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం కూడా చేపడుతున్నట్లు గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి వెల్లడించారు. దాచేపల్లిలో కోటి రూపాయల వ్యయంతో నిర్మించిన షాధీఖానాను పరిశీలించారు. ఈనెల ఎనిమిదో తేదీన అతిరథ మహారధులు సమక్షంలో సాధికానాను ప్రారంభిస్తున్నట్లు ఎమ్మెల్యే కాసు తెలిపారు. రాష్ట్రంలోనే మోడల్ నియోజకవర్గంగా గురజాలను తయారు చేస్తున్నా మన్నారు. గురజాల నియోజకవర్గం రూపురేఖలే మారిపోతున్నాయి అన్నారు. ఏ గ్రామాల్లో చూసిన అభివృద్ధి కనిపిస్తుందన్నారు.తాగునీటికి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటున్నా మన్నారు. నియోజక వర్గాన్ని ఇప్పటివరకు 3760 కోట్లతో అభివృద్ధి చేస్తున్నామన్నారు. రానున్న రోజుల్లో మరింత అభివృద్ధికి నిధులు సమకూర్చుతున్నట్లు తెలిపారు. అభివృద్ధి నిరోధకులైన ప్రతిపక్షాలు అభివృద్ధి, అభివృద్ధి చూడలేని ఎల్లో పత్రికలు ప్రభుత్వం పై బురద చల్లుతున్నారు అన్నారు. అభివృద్ధి కారకులు ఇవేమీ పట్టించుకోరని తాను కూడా పట్టించుకోనని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. ఒక దాచేపల్లి మండలంలోని అన్ని సామాజిక వర్గాలకు కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపడుతున్నామన్నారు. త్వరలోనే త్వరలోనే ఎస్సీ కాలనీలో చర్చి నిర్మాణం పూర్తవుతుంది అన్నారు. అంకమ్మ తల్లి కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం నిర్మాణం కోసం రూ. 40 లక్షలు, నారాయణపురంలో వడ్డెర కమ్యూనిటీ హాల్ తదితర కమిటీ హాల్స్ నిర్మాణానికి త్వరలోనే ఆమోదం లభిస్తుంది అన్నారు. 2024 చివరికల్లా కమ్యూనిటీ

**మిగతా 3వ పేజీలో**



## అణిచివేయాలని చూస్తే..
# తిరుగుబాటు తప్పదు

- తెలంగాణ ఎన్నికల నిదర్శనం
- రేవంత్ రెడ్డి జీవితమే ఉదాహరణ
- ఎన్నికల్లో వైసీపీకి డిపాజిట్లు కూడా రావు
- మైనింగ్, శాండ్, లిక్కర్ లతో రూ. కోట్లు దండుకుంటున్నారు
- రానున్నది టిడిపి జనసేన ప్రభుత్వమే
- మాజీ ఎమ్మెల్యే యరపతినేని

**నేటి దినపత్రిక సూర్య బ్యూరో, పల్నాడు జిల్లా**

ప్రభుత్వాన్ని అడ్డం పెట్టుకొని అణచివేయాలని చూస్తే తెలంగాణలో జరిగిన పరిణామాలే ఆంధ్రలో కూడా రిపీట్ అవుతాయని గురజాల మాజీ ఎమ్మెల్యే, టీడిపి ఇంచార్జ్ యరపతినేని శ్రీనివాసరావు

**మిగతా 3వ పేజీలో**





## ఏ రైతును కదిలించినా
# కన్నీటి వరదే





గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

**ఏడాది పాటు కష్టపడిన రైతుల శ్రమ నీటి పాలైంది. కళ్ళముందే నేలపాలైన వరి పంటను చూసి రైతులు దుఃఖిస్తున్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో కౌలు రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. ఎకరానికి రూ.30. వేల నుండి రూ.35 వేల వరకు ఖర్చుపెడితే రైతుకు మిగిలింది కన్నీళ్లే. ఒక ప్రక్క పంట నేల వాలగా, మరో ప్రక్క ఓదెలు తడిసిపోయాయి. ఇంకో ప్రక్క నేల వాలిన వరి పంటపై వర్షపు నీరు పారి ధాన్యం మొలకలు వస్తున్నాయి. కోతకు సిద్ధంగా నిలిచి ఉన్న వరి పంటకు మానుగాయ ఆశించింది. ఇలా సవాలక్ష కష్ట నష్టాల మధ్య కర్షకులు కొట్ట మిట్టాడుతున్నారు. తడిసిన ధాన్యాన్ని కొనాలంటే ప్రభుత్వం సవాలక్ష నిబంధనలు విధిస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వమే తడిచిన ధాన్యాన్ని కూడా మద్దతు ధరకు కొనుగోలు చేయాలని రైతాంగం కోరుతోంది. ఇదిలా ఉండగా నష్టం అంచనా వేసేందుకు బృందాలు రంగంలోకి దిగాయి. హెక్టారు వరికి ఎంత నగదు ఇస్తారో వేసి చూడాలి..**

- రంగంలోకి దిగిన నష్టం అంచనా బృందాలు
- కర్షకులను కష్టాల్లో నెట్టిన తుఫాన్
- అన్నదాతపై మిచౌంగ్ పంజా
- నేల వాలిన వరి
- నష్టపరిహారం కోసం అన్నదాత ఎదురుచూపు
- జిల్లాలో వరి రైతుకు కోట్ల నష్టం
- బీమా పరిహారానికి చుట్టూ నిబంధనలు

అరుగాల కష్టపడి రక్తాన్ని స్వేదంలో చిందించి పంటల పండించిన రైతులను నేడు కష్టాలు కన్నీళ్లు వెంటాడుతున్నాయి. వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టి చంటి పిల్లలా, కంటికి రెప్పలా కాపాడుకున్న వరి పంట నోటికి గుప్పెడు మెతుకులు అందించే తరుణంలో నీటి పాలు కావడంతో అన్నదాత కన్నీరు మున్నేరుగా వినిపిస్తున్నాదు ఈ దుస్థితి ఉమ్మడి గుంటూరు జిల్లాలో కనిపిస్తోంది. నీటి పాలు కావడంతో ధాన్యం రాశులు తడిసి కొందరు.. కోసిన వరి పనలు తడిసి

**మిగతా 3వ పేజీలో**

## అంబేద్కర్ సేవలు చిరస్మరణీయం: ఎమ్మెల్యే నంబూరు శంకరరావు



పెద్దకూరపాడు, మేజర్‌న్యూస్: బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చేసిన సేవలు చిరస్మరణీయమని పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు అన్నారు. డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా గుంటూరులోని పార్టీ కార్యలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమల వేసి నివాళులర్పించారు. భారత రాజ్యాంగ ప్రదాత, దేశ పాలనా మార్గదర్శకాల విధాత అంబేద్కర్ అన్నారు.బడుగు, బలహీన వర్గాల మేలు కోసం సీఎం జగన్ గారి నేతృత్వంలో తామందరూ అహర్ని శలు కృషి చేస్తున్న మన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణారె డ్డి, నూతలపాటి వెంకట శివరావు, బెల్లంకొండ మీరయ్య, నంబూరు రఘునాధరావు, సత్యరాజ్, దర్శి వెంక టేశ్వర రావు తదితర నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ కు నివాళులర్పించిన బీసీ సంఘం



పిడుగురాళ్ల రూరల్, మేజర్‌న్యూస్: బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతిని పుష్కరించుకొని పోలీస్ స్టేషన్ సెంటర్లో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా అనేక హక్కులను కల్పించాడని,మన పాలకులను మనమే నిర్ణయించుకునే విధంగా ఓటు హక్కు అనే ఆయుధాన్ని కల్పించాడని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు యడవల్లి ఏడుకొండలు,దూదేకుల ఖాసీం సైదా,దూదేకుల సలీం,చింతల అజయ్,దాసరి నాగరాజు,యరగాని వెంకట్ (లడ్డు)నాయిని కోటేశ్వరరావు,పల్లా శ్రీరామ్, రామకృష్ణ(జెమిని),సత్యనారాయణ,జెస్సీ,జిమ్ము మస్తాన్,జాజం రంగారావు,సత్యనారాయ ణ,శ్రీనివాసరావు, నరసింహారావు,అబ్రహం,మెకానిక్ సైదా పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల జీవనజ్యోతి 'అంబేద్కర్'



రెంటచింతల,మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన రెంటచింతలలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 67వ వర్ధంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక అంథోని కాలనీలో గల అంబేద్కర్ విగ్రహానికి టీడీపీ నియోజవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మామిడి రవి,ఎమ్మార్పీఎస్ నేత గాడిపర్తి శ్రీనివాసరావులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక అసమానతలపై అలుపెరగని పోరాటం చేసి అనగారిన వర్గాల విద్యాభివృద్ధికి విశేష కృషి చేసిన సామాజిక దార్శనికుడు, జీవనజ్యోతి అంబేద్కర్ అని కొనియాడారు. భారత దేశ ఔనత్యాన్ని, ప్రజాస్వామ్య స్ఫూర్తిని విశ్వవ్యాప్తం చేసి,దళిత, బడుగు బలహీన వర్గాల వికాసానికి పాటుపడిన మహోన్నత వ్యక్తి భారతరత్న అంబేద్కర్ అడుగుజాడల్లో నడవడానికి పునరంకితం కావాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టీడీపీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దేగల జ్ఞానయ్య, థామస్, మరియదాసు, కనకయ్య, అబ్రహం తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక చైతన్య దార్శనికుడు అంబేద్కర్: అంబటి

### వైయస్సార్సీపీ కార్యాలయంలో ఘనంగా 73 వ వర్ధంతి కార్యక్రమం



సత్తెనపల్లి రూరల్ , మేజర్ న్యూస్ : పీడిత వర్గాల సామాజిక చైతన్య దార్శనికుడు, రాజ్యాంగ రూపకర్త, ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను స్మరించుకోవడం మనందరి బాధ్యతని రాష్ట్ర జలవనరుల శాఖామాత్యులు అంబటి రాంబాబు అన్నారు. బుధవారం 73వ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని పట్టణ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ముందుగా ఆయన అంబేద్కర్ చిత్రపటానికి , అనంతరం తాలూకా సెంటర్లో ఉన్న విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. పరివర్తన ఆశ్రమ పాఠశాలలో ఉన్న వృద్ధులకు, పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పూర్వ శాసనసభ్యులు యర్రం వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ పోరాట నిరతి నేటి తరానికి స్ఫూర్తిదా యక మన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ నాయకులు చల్లంచర్ల సాంబశివరావు , నియోజకవర్గ నాయకులు పక్కాల సూరిబాబు, పట్టణ పార్టీ అధ్యక్షులు సహారా మౌలాలి, ఏఎంసి చైర్మన్ పెండెం బాబురావు , వైస్ చైర్మన్లు షేక్ నాగూర్ మీరాన్, కోటేశ్వరా నాయక్, పల్నాడు జిల్లా వాణిజ్యవిభాగం అధ్యక్షులు అచ్యుత శివప్రసాద్ , ఎస్సీ సెల్ అధ్యక్షులు చిలక జైపాల్, పలువురు కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా నడవాలి..!



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్ న్యూస్: భారత రాజ్యాంగ నిర్మాత, ఆదర్శనీయుడు, బహుముఖ ప్రజ్ఞాశాలి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాల సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని శ్యామ్ మిత్రమండలి గౌరవ అధ్యక్షులు శిఖా శాంసన్ పిలుపునిచ్చారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 67 వ వర్ధంతి సందర్భంగా బుధవారం క్రోసూరులోని అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. బీఎస్పీ నాయకులు గనుపల్లి రాజశేఖర్, శిఖా శాంసన్, ఎస్ టి యు నాయకులు రాఘవ, దళిత నాయకులు చిలకా విజయపాల్, శ్యామ్ మిత్ర మండలి కార్యదర్శి షేక్ జానీ భాష, రాంబాబు, ఎరుకలయ్య, మస్తాన్ వలీ పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ నవ నిర్మాత "అంబేద్కర్"



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్ న్యూస్:సత్తెనపల్లి పట్టణంలో "ప్రపంచ మేధావి, భారత రత్న, భారత రాజ్యాంగ నవ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్" వర్ధంతి సందర్భంగా మాజీ మంత్రివర్యులు, తెలుగుదేశం పార్టీ సత్తెనపల్లి నియోజకవర్గ ఇచార్జి కన్నా లక్ష్మీనారాయణ, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ ఎల్లినేడి రామస్వామి, రాష్ట్ర కార్యదర్శి చౌట శ్రీనివాసరావు, మాజీ వైస్- చైర్మన్ ఆతుకూరి నాగేశ్వరరావు (బాబు), బొక్క సంగీత రావు, బండారు నాగరాజు,అంకాళ్ళ ప్రభు దాసు, నూర్ బాషా జాన్ బాబు, అబ్దుల్ నబీ, సత్తెనపల్లి పట్టణ, నియోజకవర్గ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌కి ఘన నివాళి



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్: ప్రపంచ మేధావి, భారతరత్న, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా సత్తెనపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తాలూకా సెంటర్లోని అంబేద్కర్ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

**డి బి ఆర్ సి ఆధ్వర్యంలో...**

భారత రత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా సత్తెనపల్లి తాలూకా సెంటర్లో బాబా సాహెబ్ విగ్రహానికి పూలమాలలు వేసి దళిత బహుజన రిసోర్స్ సెంటర్ రిజినల్ కో-ఆర్డినేటర్ మల్లెల చిన్నప్ప, ఘనంగా నివాళులు అర్పించారు. ఎం ఈ ఎఫ్ పల్నాడు జిల్లా అధికార ప్రతినిధి, ఉపాధ్యాయులు గరికపాటి విక్టర్, జిల్లా నాయకులు, ప్రధానో పాధ్యాయులు ప్రేమ్ కుమార్, బి సి సంఘ నాయకులు పాకాలపాటి గోవిందు, వివిధ ప్రజా సంఘాలు, ప్రజాస్వామిక వాదులు, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

## వినుకొండలో ...



వినుకొండ, మేజర్‌న్యూస్: భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సభను ఘనంగా నిర్వహించారు బుధవారం నాడు పల్నాడు జిల్లా వినుకొండ పట్టణంలోని శివయ్య భవన్లో జరిగిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సభ కార్యక్రమానికి సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు అధ్యక్షత వహించగా కార్యక్రమంలో అతిథిగా పాల్గొన్న సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతీ వరప్రసాద్ తదితరులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు, పట్టణ కార్యదర్శి ఉలవలపూడి రాము, యేరియా కమిటీ సభ్యులు పిన్నబోయిన వెంకటేశ్వర్లు,ఎ. పవన్ కుమార్, మహిళా సమాఖ్య ప్రధాన కార్యదర్శి బూదాల చైతన్య తదితరులు పాల్గొన్నారు.

**బీఎస్పీ ఆధ్వర్యంలో ...**



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 67 వ వర్ధంతి సందర్భంగా వినుకొండ బహుజన సమాజ్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ మరియు విను కొండ పట్టణ ఉపాధ్యక్షులు కంభంపాటి నాగ వంశీ , వినుకొండ నియోజకవర్గ బహుజన కళా మం డలి అధ్యక్షులు మందా వెంకట్రావు , రాష్ట్ర మీడి యా సమ న్వయకర్త సంఘం శ్రీకాంత్ రెడ్డి , వినుకొండ పట్టణ ప్రధాన కార్యదర్శి రమేష్ బాబు , వినుకొండ పట్టణ కార్యవర్గ సభ్యులు పూనూరి జాన్సన్ , నూజెండ్ల మం డల అధ్యక్షులు పిడతల రామకృష్ణ పాల్గొన్నారు.

## డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకువెళ్తతాం

నరసరావుపేట మేజర్ న్యూస్: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్తామని వైయస్సార్సీపి పార్టీ నాయకులు గజ్జల బ్రహ్మారెడ్డి అన్నారు. బుధవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూత మాలలు వేసి నివాళులర్పించారు. దివంగత మహానేత వైయస్సార్ అంబేద్కర్ ఆలోచనవిధానంతో పరిపాలించారన్నారు. అంబేద్కర్ ఆలోచించిన విధంగా ఎస్సి, ఎస్టి, బిసి, మైనారిటీల అభ్యున్నతి కోసం పనిచేస్తున్న శ్రీ వైయస్ జగన్ గారికు అండగా నిలవాలని కోరారు. అంబేద్కర్ లక్ష్యాలను, ఆశ యాలను ముందుకు తీసుకువెళ్తున్న ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్ దని అన్నారు. ఈ కార్యక్రమం లో రొంపిచర్ల జడ్పిటిసి పిల్లి ఓబుల్ రెడ్డి, వైస్సార్ సీపీ పార్టీ నాయకులు మరియు అభిమానులు పాల్గొన్నారు

## జనసేన అధ్వర్యంలో ...



పిడుగురాళ్ల రూరల్,మేజర్‌న్యూస్: భారత రాజ్యాంగ రూపకర్త,అంటరానితనాన్ని,కుల నిర్మూలన కోసం ఎంతో పాటుపడిన వ్యక్తి,మొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రి డాక్టర్ బాబాసాహెబ్ భీంరావ్ రాంజీ అంబేడ్కర్ 67వ వర్ధంతి సందర్భంగా పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు కామిశెట్టి రమేష్,గుంటూరు జిల్లా సంయుక్త కార్యదర్శి దూదేకుల కాశీం సైదా,జిల్లా ప్రోగ్రాం కమిటీ సభ్యులు దూదేకుల సలీం,మండల ఉపాధ్యక్షులు బేతంచర్ల ప్రసాద్, ప్రధాన కార్యదర్శి గుర్రం కోటేశ్వరరావు, ఆవుల రమేష్, కార్యదర్శి దీకొండ కిరణ్,బేతంచర్ల నాగేశ్వరరావు, నకరికంటి నర్సి, పెడకొలిమి కిరణ్ కుమార్,వంశీ, పాల్గొన్నారు.

**తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ...**

పిడుగురాళ్ల టౌన్, మేజర్‌న్యూస్: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 67 వర్ధంతి కార్యక్రమాన్ని తెలుగుదేశం నాయకులు బుధవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి పణితి రవి కుమార్, పల్నాడు జిల్లా మైనార్టీ విభాగ అధ్యక్షులు సయ్యద్ అమీర్‌అలీ, క్లస్టర్ ఇంచార్జ్ పిల్లి చెన్నారావు, నియోజకవర్గ అధికార ప్రతినిధి వడ్డవల్లి సాంబశివరావు, పట్టణ అధికార ప్రతినిధి మంద డేవిడ్ రాజు, జిల్లా ఎస్సీ సెల్ కార్యనిర్వక కార్యదర్శి పణితి కృష్ణ, జిల్లా తెలుగు యువత కార్యదర్శి గుజ్జర్లపూడి కరుణాకర్, నియోజవర్గ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు చిలక చిన్న, పిడుగురాళ్ల పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఐతం దేవదానం, పట్టణ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ సైదా, ఎస్సీ నాయకులు చల్లగుండ్ల బాబు, గుండాల ఆనంద్, కుక్కమూడి జార్జి, జిల్లా బీసీ నాయకులు యడవల్లి కొండలు తదితరులు పాల్గొన్నారు.

## అణిచివేయాలని చూస్తే..
# తిరుగుబాటు తప్పదు

(మొదటి పేజీ తరువాయి)

అన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలపై బుధవారం ఆయన వైసీపీ ప్రభుత్వం పై విరుచుకుపడ్డారు. మిత్రుడు, శ్రేయోభిలాషి రేవంత్ రెడ్డి తెలంగాణా రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చెయ్యబోయే సందర్భంలో శుభాకాంక్షలు తెలియజేశారు. రెండు దశాబ్దాల కాలంలో ఉన్నతమైన స్థానాలకు ఎదిగి అనేక ఆటుపోట్లను ఎదుర్కొన్నారన్నారు. అనేక అవమానాలను ఎదుర్కొని తెలుగుదేశం పార్టీలో తన ప్రస్థానాన్ని మొదలుపెట్టి ముఖ్యమంత్రి స్థాయికి రావడమనేది చాలా సంతోషకరం. ఏ ప్రభుత్వమైనా అధికారం ఉంది కదా అని వ్యక్తుల్ని, పార్టీలను అణచివెయ్యాలని చూస్తే, ఆ తిరుగుబాటు ఎలా ఉంటుందో ఈరోజు రేవంత్ రెడ్డి జీవితం ఒక ఉదాహరణ అన్నారు. ఆరోజు ఉన్న ప్రభుత్వం, కూతురు పెళ్లికి కూడా రాకుండా అరెస్టు చేసి జైల్లో పెడితే కోర్టు నుండి ఆర్డర్ తెచ్చుకుని ఆ కార్యక్రమానికి హాజరై మళ్ళీ జైలుకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. 2018 ఎన్నికల్లో అధికారాన్ని ఉపయోగించి శాసనసభ ఎన్నికల్లో ఓడించినా, మరలా 2019 పార్లమెంట్ ఎన్నికల్లో గెలిచి పీసీసీ అధ్యక్షుడిగా, ఈరోజు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలవడానికి కీలకంగా వ్యవహరించిన వ్యక్తి రేవంత్ రెడ్డి అన్నారు. ఆంధ్రప్రదేశ్ లో కూడా తెలుగుదేశం పార్టీ ఉండకూడదన్న భావనతో చంద్రబాబు నాయుడు, లోకేష్ అక్రమ కేసులు బనాయించారన్నారు. ఎన్నికల్లో తిరగకుండా చెయ్యాలి భావించారు. దుర్మార్గమైన ఆలోచన చేసే సైకో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, వైసీపీ పార్టీ రేపు 2024లో జరగబోయే ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికల్లో భారీ మూల్యం చెల్లించబోతున్నారు. డిపాజిట్లు కూడా రావన్నారు. వ్యవస్థలన్నింటినీ గుప్పెట్లో పెట్టుకుని ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తుని సర్వనాశనం చేసిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అన్నారు. స్వప్రయోజనాలు, సొంత లాభం తప్పితే ఆంధ్రప్రదేశ్ లో బడుగు బలహీన వర్గాల, పేదవాళ్ల సంక్షేమం పట్ల ఏమాత్రం శ్రద్ధ లేదన్నారు. మైనింగ్, శాండ్, లిక్కర్ని ను గుప్పెట్లో పెట్టుకుని మరి సొంత కంపెనీలో తయారు చేసే లిక్కర్ వల్ల వేలాదిమంది చనిపోవడానికి కారకుడు అయ్యారని ఆరోపించారు. రాజధాని అమరావతిని కూడా ఈరోజు కట్టకుండా ధ్వంసం చేసి, రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశారన్నారు. మూడు రాజధానుల పేరుతో కపట నాటకం పడుతున్నారన్నారు. ఒకప్పుడు ఆంధ్రప్రదేశ్ పోలీస్ అంటే ఎంతో గౌరవం ఉండేది. ఈరోజు ఈ ఫ్యాక్షనిస్టు చేతుల్లో చిక్కుకొని ఆంధ్రప్రదేశ్ పోలీస్ వ్యవస్థ విలవిలలాడుతుందన్నారు. దీనికి ఉదాహరణే మొన్న నవంబర్ 29 నైట్ తెలంగాణలోని చీకటి మిత్రుడ్ని గెలిపించడానికి నాగార్జునసాగర్ డ్యాం వద్ద ఆడిన నాటకం అది నిరూపించింది. దాదాపు 1500 మంది పోలీసుల్ని రాత్రుళ్ళు చలిలో అక్కడ నీ స్వప్రయోజనం కోసం పంపించి, ఇబ్బందులకు గురిచేసి అప్రదిష్టపాలు చెందారన్నారు. నీళ్లు కావాలంటే కృష్ణ ట్రిబ్యునల్ ని సంప్రదించాలి. లేకపోతే ప్రభుత్వాల తోని సంప్రదించాలి. అంతే గాని నాగార్జునసాగర్ డ్యామ్ కి వెళ్లి రౌడీయిజం చేసినట్టుగా 13 గేట్లు మావి, మా ప్రాంతం అని 2000 క్యూసెక్కుల నీటిని వదలటం, మళ్లీ కృష్ణ ట్రిబ్యునల్ ఆపివెయ్యడం, ఇవన్నీ కూడా చూస్తే మీ చీకటి పరిపాలనకి, నీ అసమర్ధ పరిపాలనకి నిదర్శనాలని యరపతినేని అన్నారు. అందుకే నేడు తెలంగాణ ఎన్నికల ఫలితాలే రేపు ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో రిపీట్ కాబోతున్నాయన్నారు. గత ప్రభుత్వం రేవంత్ రెడ్డి పట్ల దురుసుగా వ్యవహరించి అరెస్టు చేయించిన పోలీసులే ఈరోజు రేవంత్ రెడ్డికి సెల్యూట్ చేయాల్సిన పరిస్థితులు వచ్చాయన్నారు. ప్రకృతి గొప్పది. ప్రజాస్వామ్యం గొప్పది. ఈరోజు ఇష్టారాజ్యంగా చంద్రబాబు, లోకేష్‌ల మీద, పార్టీ నాయకులపై అమానుషంగా సిఐడి ని జేబు సంస్థలుగా మార్చుకొని పత్రికా ప్రకటనలు ఇచ్చి ఈరోజు అడ్డగోలుగా వ్యవహరిస్తే, ఇదే అధికారులు దానికి బాధ్యత వహించాల్సి వస్తుందన్నారు. గతంలో తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకొని లక్షల కోట్లు సంపాదించి 32 ఈడీ, సీబీఐ కేసుల్లో ఇరుక్కుని, అనేకమంది మంత్రుల్ని, ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల్ని జైలుకు పోవడానికి కారకుడైన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని యరపతినేని శ్రీనివాసరావు అన్నారు.

## సిమ్ కార్డుల జారీకి అమల్లోకి కొత్త విధానం

**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** ఇప్పటి వరకు అనుసరిస్తున్న పేపర్ ఆధారిత కేవైసీ వెరిఫికేషన్ విధానాన్ని టెలికాం విభాగం నిలిపివేసింది. దీని స్థానే జనవరి 1 నుంచి డిజిటల్ వెరిఫికేషన్‌ను తీసుకొస్తోంది. దీనిపట్ల ఎయిర్‌టెల్, జియో, వొడాఫోన్ ఐడియా కంపెనీలు సంతోషం వ్యక్తంచేస్తున్నాయి. దీనివల్ల సిమ్ కార్డుల మోసాలను సైతం అరికట్టొచ్చని కేంద్రం భావిస్తోంది. ప్రస్తుతం సిమ్ కార్డుల జారీకి ఫారం నింపాల్సి ఉంటుంది. దీనికి గుర్తింపు పత్రాలు, ఫొటోలు జత చేయాలి. కొన్ని కంపెనీలు మాత్రం ఇప్పటికే డిజిటల్ విధానాన్ని అవలంబిస్తున్నాయి. ఇకపై పూర్తి స్థాయిలో డిజిటల్‌గా మార్చనున్నారు. ఎప్పటికప్పుడు మారుతున్న కేవైసీ నిబంధనల్లో భాగంగా ఈ మార్పులు చేపట్టినట్లు టెలికాం విభాగం ఓ నోటిఫికేషన్‌లో తెలిపింది. 2012 నుంచి అనుసరిస్తున్న పేపర్ విధానానికి స్వస్తి పలుకుతున్నట్లు అందులో పేర్కొంది. డాట్ తీసుకున్న తాజా నిర్ణయం వల్ల టెలికాం కంపెనీలకు మేలు జరగనుంది. పేపర్ లెస్ విధానం వల్ల కస్టమర్‌ను చేర్చుకునేందుకు ఆయా కంపెనీలకు అయ్యే ఖర్చు తగ్గుతుందని పరిశ్రమ వర్గాలు చెప్తున్నాయి. ఇకపై ఆయా కంపెనీలు ఇకపై పూర్తిగా మొబైల్ ద్వారానే ఈ ప్రక్రియను పూర్తి చేయనున్నారు. అలాగే సిమ్ కార్డు మోసాలు సైతం అరికట్టొచ్చని కేంద్రం భావిస్తోంది. సిమ్ కార్డుల ద్వారా జరిగే మోసాలను అరికట్టేందుకు కేంద్రం ఇటీవల తీసుకున్న కొన్ని చర్యల్లో భాగంగా కొత్తగా ఈ డిజిటల్ విధానాన్ని తీసుకొచ్చింది.

# ఓటర్ జాబితాను పున: పరిశీలించాలి

### మొహమ్మద్ నసీర్

**గుంటూరు, మేజర్ న్యూస్**

గుంటూరు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వివిధ పార్టీల వారు, ఎన్నికల సంఘం అధికారులతో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో పాల్గొని గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ఓటర్ డ్రాఫ్ట్‌పై మరియు పోలింగ్ స్టేషన్ల మార్పు గురించి చర్చించి వాటిపై ద్రుష్టి సాధించాలని కలెక్టర్ గారికి మరియు నగర కమిషనర్ గారికి మెమోరాండం అందజేసిన గుంటూరు తూర్పు నియోజకవర్గం ఇంచార్జి మొహమ్మద్ నసీర్ గారు మరియు టీడీపీ నాయకులు మీడియా కోర్డినేటర్ ఓంకార్, కార్యాలయ కార్యదర్శి శివరామయ్య ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నసీర్ మాట్లాడుతూ గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ఓటర్ జాబితాలో 2023 జనవరికి ముందు ఉన్న లిస్ట్ ఎలా ఉందో ఇప్పుడు కూడా అలానే ఉందని అలానే వచ్చిందని ముఖ్యంగా చనిపోయిన ఓట్లను తొలగించలేదని ప్రతి బూత్‌కి 10 నుండి 20 వరకు చనిపోయిన వారి ఓట్లు ఉంటాయని గుంటూరు తూర్పులో 5000 వరకు ఉంటాయని బి ఎల్ వోలు ఇంటింటికి తిరిగి సర్వే ప్రజల వద్ద నుండి వారికి సరైన డాక్యుమెంట్లు రాకపోవడం వలనో ప్రజల



సహకరించకపోవడం వలన అవి అంతే ఉండిపోయాయని అలాగే 10 నుండి 15 సంవత్సరాలనుండి ఇక్కడ లేని ఓటర్లను వాటర్ జాబితా నుండి తొలగించాలనవిటిపై మల్లి ఎన్నికల కమిషన్ వారు దృష్టి సారించాలని అలాగే ప్రజలకు అందుబాటులో లేని సరైన సదుపాయాలు లేని ప్రయాణానికి దూరంగా ఉన్న పోలింగ్ స్టేషన్లను మార్పులు చేయాలనీ వీటిపై గతంలోనే పలుమార్లు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని కానీ ఎటువంటి ప్రయోజనం కనపడలేదని దీనిపై కూడా జిల్లా కలెక్టర్ గారు నగర్ కమిషనర్ గారు ఎలక్షన్ కమిషన్ సత్వరమే స్పందించాలని దగ్గరగా ఉండే పోలింగ్ స్టేషన్ల వలన పోలింగ్ శాతం పెరుగుతుందని తెలియచేసారు

## రాష్ట్రంలోనే అభివృద్ధికి నమూనా
# ‘గురజాల’

(మొదటి పేజీ తరువాయి)

హాల్స్ నిర్మాణం పూర్తవుతుంది అన్న ఆశాభావం ఎమ్మెల్యే కాసు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎనిమిదో తారీకు ప్రారంభం కాబోయే షాది ఖానా ఆహ్వాన పత్రికను విడుదల చేశారు. విలేకరుల సమావేశంలో నగర మున్సిపాలిటీ చైర్మన్ కొప్పుల సుబ్బమ్మ సాంబయ్య, మున్సిపల్ మాజీ చైర్మన్ రమాదేవి పున్నారావు, జిల్లా వైసిపి పార్టీ ఉపాధ్యక్షుడు జాకీర్ హుస్సేన్, జడ్పిటిసి మూలగుండ్ల కృష్ణకుమారి ప్రకాష్ రెడ్డి, మండల వైసిపి కన్వీనర్ కోట కృష్ణ, మండల ఉపాధ్యక్షులు జాన్, నాయకులు మందపాటి రమేష్ రెడ్డి, వైసిపి పట్టణ కన్వీనర్ టమాటా సుభాని, షాది ఖానా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఏ రైతును కదిలించినా కన్నీటి వరదే..!!

**(మొదటి పేజీ తరువాయి)**

మరికొందరు.. నేలకొరిగిన వరి చేలు చూసి కన్నీరు మున్నీరవుతున్న కర్షకులు ఎందరో.. ఇప్పటికిప్పుడు ప్రభుత్వం ఆదుకునే పరిస్థితి లేదు. పంట నష్టం అంచనాలు వేసేందుకు బుధవారం నుంచే ప్రభుత్వం బృందాలను రంగంలోకి దించింది మిచాంగ్ సృష్టించిన భీభత్సాన్ని చూసి అంచనాలకు వెళ్లిన అధికార బృందం కూడా ఒక దశలో విస్తు పోయింది . నష్టపోయిన రైతన్న లను ఆదుకునేందుకు ప్రభుత్వం వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి నిబంధనల రూపొందించే పనిలో నిమగ్నమైంది. త్వరలో పంట నష్టపోయిన రైతాంగానికి పరిహారం చెల్లించేందుకు సిద్ధమవుతోంది. గుంటూరు జిల్లాలోని కృష్ణా డెల్టాలు అతి తక్కువ మంది రైతులు మాత్రమే వరి కోతలు కోశారు. యంత్రాలతో కోత కోయడం వల్ల ఈ ప్రాంతంలో ధాన్యం రాశులు పెద్దగా లేవు. జిల్లాలోని, తెనాలి, పొన్నూరు, మంగళగిరి, బాపట్ల జిల్లా వేమూరు, బాపట్ల, రేపల్లె నియోజకవర్గాల పరిధిలో కొంత వరి పంట కోసి ఉండగా, ఎక్కువ శాతం కోత కోయకుండా పొలంలోనే ఉంది, ఈ పంట వర్షం, ఈదుర గాదులకు నేలవారిపోయింది, కొన్నిచోట్ల నేల వాలిన వరి వర్షపు నీరు చేరి పంట తడిసి ముద్దగా మారింది. ఇదిలా ఉండగా వ్యవసాయ శాఖ అధికారులు కొన్ని సూచనలు చేస్తున్నారు.. తడిసిన పనలపై ఉప్పుద్రావణం చల్లాలని. సూచిస్తున్నారు ఇలా చేయడం వల్ల శ్రమ, అదనపు ఖర్చులు తప్ప.. ఏమేరకు ప్రయోజనం ఉంటుందని రైతులు ప్రశ్నిస్తున్నారు.

**కోలుకోలేనంత కష్టం**

ఈ ఏడాది ధాన్యం రైతులకే కష్టం.. నష్టం వచ్చింది. ఖరీఫ్‌సాగు ఏమాత్రం కలిసి రాలేదు. తీవ్రంగా నష్టపోయారు. కౌలు రైతుల పరిస్థితి అసలు బాగోలేదు. కృష్ణా డెల్టా కింద , ఉమ్మడి గుంటూరు జిల్లాలో కలిపి దాదాపు 6 లక్షల ఎకరాలు సాగు చేశారు. వ్యవసాయ శాఖ అంచనాల ప్రకారం సుమారు 4.25 లక్షలు అని చెబుతోంది. దాదాపు 9.50 లక్షల టన్నుల ధాన్యం ఉత్పత్తి అవుతుందని అంచనా వేశారు. వరి పంట బాగా పండినట్లు అధికారులు చెబుతున్నారు ఈ ఏడాది ఖరీఫ్‌లో మొదట వెదజల్లారు. ఆ తరువాత వాతావరణంలో మార్పులు వచ్చి అతివృష్టి, అనావృష్టి పరిస్థితులు నెలకొనడంతో పంటను కాపాడుకోవడానికి నాన్న అవస్థలు పడ్డారు. వేద పద్ధతిలో విత్తనాలు చల్లినప్పుడు వర్షాలకు డ్రెయిన్లు పొంగి వరిపైరు ముంచెత్తి కుళ్లిపోయింది. రెండోసారి మళ్లీ వెద జల్లారు. కొంతమంది మూడో సారి నారు కొని నాట్లు వేశారు. ఇలా దాదాపు లక్ష ఎకరాలు పైగా రెండు మూడుసార్లు నాట్లు వేశారు. ఇందుకోసం వేలాది రూపాయలు ఖర్చు చేశారు . కౌలు ధరలు, పెట్టుబడులు, కూలీల ఖర్చులు విపరీతంగా పెరిగిపోయి సేద్యం రైతుకు తలకు మించిన భారంలా పరిణమించింది. తర్వాత నీటి ఎద్దడి వచ్చింది. సాగునీరు అందక జిల్లాలో లక్ష ఎకరాల్లో వరి పంట ఇబ్బందికరంగా మారింది.. దిగుబడి సగానికి సగం తగ్గింది. ప్రస్తుతం కోతల సమయంలో మిగ్‌జాం తుపాను ముంచేసింది. తడిసిన ధాన్యం తక్కువ ధరకే కొంటారు. ప్రభుత్వం సరైన చర్యలు తీసుకోకపోతే ధాన్యం కొనుగోలు వ్యాపారం ప్రైవేట్ వ్యాపారుల చేతుల్లోకి వెళు తుందటంలో ఎలాంటి సందేహం లేదు.

**నేలకొరిగిన పంటకు బీమా వస్తుందా?**

నేలకొరిగిన పంటకు బీమా పరిహారం వస్తుందో రాదో తెలియని పరిస్థితి. నెలకొంది. గ్రామం, మండలం యూనిట్‌గా వర్షపాతం లెక్కలోకి తీసుకోవాలి. నిలువున ఉన్న పంటనే పరిగణనలోకి తీసుకుంటారు. వరి కోసిన పనలకు బీమా వర్తించదు. సాగు చేసిన వారందరూ దాదాపు కౌలు రైతులే.. వీరికి పరిహారం కూడా అందించే అవకాశం లేదు. రూ.కోట్లలో నష్టాన్ని మూట కట్టుకున్నారు.

**నేల తోటలు కుళ్ళుతున్నాయి**

ఏడాది నారాకోడూరు ప్రాంతంలో ఎక్కువ విస్తీర్ణంలో బీర తోట వేశారు. తీరా కాయ కాసే సమయంలో నీరు చేరింది. తీగలకు పీడలు ఆశించే ప్రమాదం ఉంది. పిందెలు కుళ్లిపోతున్నాయి. ఎదుగుదల ఆగిపోతోంది. ఇక చేతికి దక్కేది చాలా తక్కువే. అంటూ నారాకోడూరు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

**ఈ నష్టం అదిగమించేది ఎలా..**

అయిదు ఎకరాలు కౌలుకు తీసుకుని సాగు చేశాను. మరో వారం రోజుల్లో వరి కోత కోయాలను కుంటున్నాను. అంతలోనే తుఫాన్ వచ్చి పడింది ఇదిలా ఉండగా. రేపు మాపు అని ఆర్బీకేల్లో రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేయటంలో అక్కడక్కడ జాప్యం చేస్తున్నారు మిషన్ ద్వారా కోసి నూర్చిన ధాన్యంలో తేమ ఉందని సవాలక్ష నిబంధనలు పెడుతున్నారు ఎకరానికి. సుమారు 35 బస్తాల దిగుబడి వచ్చి ఉంటుంది. రూ.1.50 లక్షల నష్టం వచ్చింది. దీన్ని ఎలా పూడ్చుకోవాలి..? అంటూ చేబ్రోలు లోని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**నేల వాలిన వరి లో. మొలకలు వచ్చే అవకాశం..!**

ఈ ఏడాది అధిక రేట్లు వెచ్చించి కౌలుకు తీసుకొని వరి సాగు చేశాం. సాగునీటి కోసం మోటార్లు పెట్టాం. ఆరుగాలం కష్టం తుపానులో కొట్టుకు పోయింది. మొత్తం తడిసి మొక్కలు వస్తున్నాయి. ఈ పంటను ఎలా కాపాడుకోవాలో తెలియక ఇబ్బందులు పడుతున్నామని వెల్లలూరు, మునిపల్లె గ్రామాలకు చెందిన రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు .తడిసిన పనలు ఆరబెట్టి ఎప్పుడు నూర్పిడి చేయాలి.. అనే విషయంలో కొంతమంది రైతులు సందిగ్ధంలో పడ్డారుఈఏడాది 9 ఎకరాలు కౌలుకు తీసుకుని వరి వేశా. ఎకరానికి 14 బస్తాల ధాన్యం కౌలు చెల్లించాలి. రెండో పంటగా మినుము వేసే ఉద్దేశంతో వరి కోసే ముందు విత్తనాలు వేసాము . మరో నాలుగు రోజులకు వరి కోతకొద్దామని భావిస్తున్నాము ఈ తరుణంలో అకాలముగా వచ్చిన తుఫాన్ వరి పంటను పూర్తిగా నేలవాల్సింది. అని మంచాల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇదిలా ఉండగా కుప్ప వేసే సమయంలో ఎడతెరిపి లేని వానతో పనలు నీట మనిగాయి. మొలకలు వస్తున్నాయి. ఎకరానికి రూ.25 వేల పెట్టుబడి... కౌలు బస్తాలు కలిపి మొత్తం రూ.35 వేల వరకు ఖర్చు అయింది. ఈ తడిసిన పనలు ఆరబెట్టి ఎప్పుడు నూర్పిడి చేయాలి.. తడిసిన ధాన్యం ఎవరు కొంటారు. అని కొందరు రైతులు వాపోతున్నారు.. వర్షం వల్ల తడిసిన ధాన్యాన్ని తక్కువ రేటుకి విక్రయించు కోవాల్సి వస్తుందని కొంతమంది రైతులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. శ్రీరంగపురం గ్రామానికి చెందిన ఒక రైతు మాట్లాడుతూ తాను రెండున్నర ఎకరాల వరి పంట కోసి పనలపై ఉంది. భారీ వర్షాలకు నీట మునిగింది. నీటిని బయటకు వెళ్లేలా చేద్దామంటే డ్రెయిన్‌లు గుర్రపుడెక్క, తూటుకాడతో పూడుకుపోయాయి. వర్షం తగ్గాక ధాన్యాన్ని అమ్మాలంటే రంగు మారిందని, తేమ ఉందంటూ అనేక నిబంధనలు పెట్టి చాలా తక్కువకు కొనుగోలు చేస్తారు. కోత కోసే ముందు మినప విత్తనాలు చల్లాం. ఇప్పుడు ఎందుకూ పనికిరావు. ఇలా ఏ రైతును కదిలించినా నీరింకిన కళ్ళతో దిగాలుగా సాయం కోసం అర్థిస్తున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి.

## నష్టపోయిన రైతులను ఆదుకుంటాం: అంబటి



సత్తెనపల్లి రూరల్, మేజర్‌న్యూస్: తుఫాను కారణంగా పంట దెబ్బతిన్న రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటామని, ప్రభుత్వం వారికి అండగా ఉంటుందని రాష్ట్రజల వనరుల శాఖా మాత్యులు అంబటి రాంబాబు పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని నందిగామ గ్రామములో తుఫాను వరద ముంపునకు గురై దెబ్బతిన్న మిర్చి, ఇతర పంట పొలాలను ఆయన స్వయంగా పరిశీలించారు. స్థానిక రైతులతో మాట్లాడారు. తుఫాను వల్ల ఎంత నష్టం జరుగుతుందో స్థానిక వ్యవసాయ శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు.మండల పరిధిలో 9190 హెక్టార్లు సాగు విస్తీర్ణం ఉండగా 3432 హెక్టార్లు ఈ ఏడాది సాగులో ఉందని ఇంచార్జ్ ఏ డి ఏ శ్రీధర్ రెడ్డి మంత్రి అంబటికి వివరించారు. వీటిలో 480 హెక్టార్లు మిరప,శనగ పంటలు వరద ముంపునకు గురికాగా 55 హెక్టార్ల వరి ఇతర పంటలు తుఫాను గాలులకు నేలకొరిగి పంట నష్టం జరిగిందని ఆయన వివరించారు.మంత్రి అంబటి స్పందించి పూర్తిస్థాయిలో పంట నష్టం అంచనాలు వేయాలని, రైతులకు ప్రభుత్వం నుండి నష్టపరిహారం నిబంధనల ప్రకారం అందించేందుకు కృషి చేస్తామన్నారు. వరద ముంపునకు ఇతర విధంగా నష్టపోయిన రైతులకు వ్యవసాయ శాఖ అధికారులు అందుబాటులో ఉండి తాత్కాలిక ఉపశమన మార్గాలను, నష్ట నివారణకు చర్యలను తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.ఈ పర్యటన లో మంత్రితో పాటు రూరల్ మండలం వైఎస్ఆర్సిపి అధ్యక్షులు రాయపాటి పురుషోత్తం రావు, రాష్ట్ర రైతు సలహా మండలి సభ్యులు కళ్ళం విజయభాస్కరరెడ్డి , తహసీల్దార్ సురేష్ నాయక్ , స్థానిక నాయకులు కట్టా సాంబయ్య, ఆళ్ల జగ్గయ్య, వ్యవసాయ శాఖ అధికారులు , ప్రజాప్రతినిధులు, నాయకులు, రైతులు తదితరులు ఉన్నారు.

## తుఫాన్ బాధిత రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలి: అర్తిమళ్ల



పెదకూరపాడు, మేజర్‌న్యూస్: మాజీ శాసనసభ్యులు కొమ్మాలపాటి శ్రీధర్ ఆదేశాలతో పెదకూరపాడు మండలంలో తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన పంట పొలాలను తెదేపా నాయకులు పరిశీలించారు. రైతులు ఆరుగాలం కష్టపడి, విత్తనాలు ,పురుగుమందులు, ఎరువులకు అప్పులు చేసి ఎంతో పెట్టుబడి పెట్టి ,చివరకు ఫలసాయం వచ్చే సమయంలో తుఫాను వల్ల తీవ్ర నష్టం కలిగిందని,ఆర్థిక,ఆహార పరంగా కోలుకోలేని దెబ్బ తీసింది అని కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి రైతులకు తగిన నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి అర్తిమళ్ళ రమేష్, నరసరావుపేట పార్లమెంట్ రైతు కార్యదర్శి భాష్యం ఆంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు..బుధవారం పెదకూరపాడు మండలం పాటిబండ్ల గ్రామ పరిధిలో నీట మునిగిన పంట పొలాలను, ఇళ్లను డిస్ట్రిబ్యూటరీ కమిటీ మాజీ చైర్మన్ వడ్లమూడి అప్పారావు, తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షులు మక్కెన సాగర్, పెదకూరపాడు తెదేపా గ్రామ పార్టీ అధ్యక్షుడు వెల్లలచెరువు సురేష్, క్లస్టర్ ఇంచార్జ్ అజ్మొల్లా, పెనుముచ్చు రమేష్ పాటిబండ్ల గ్రామ పార్టీ అధ్యక్షుడు ఏరువ బాల్రెడ్డి, పాటిబండ్ల రాజారత్నం, సుభాని, మాబు, నీసు రమేష్, దుగ్గెంపూడి జోసఫ్ రెడ్డి, జెట్టి శేషగిరితో కలిసి పరిశీలించారు.ప్రభుత్వాలు తక్షణమే స్పందించకపోతే రైతులు మానసిక వ్యధకు,సంక్షోభానికి గురవుతారని ,రైతులు జరిగిన నష్టం పూడ్చులేనిదని రమేష్ ఆవేదన వ్యక్తం చేశారు .ఎన్నో నెలలు శ్రమించి ఎంతో పెట్టుబడి పెట్టి చివరికి ఫలసాయం చేతికి వచ్చే సమయంలో తుఫాన్ రావడం దురదృష్టకరమన్నారు. రైతులు ఆత్మ నిబ్బరం కోల్పోకుండా మనోనిబ్బరం పెంచుకోవాలని ఆయన కోరారు.

## జాషువా సాంస్కృతిక సమైక్య అధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



వినుకొండ, మేజర్‌న్యూస్: పట్టణం లోని నరసరావుపేట రోడ్డు నందుగల భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి ని జాషువా సాంస్కృతి సమైక్య వినుకొండ వారి ఆధ్వర్యంలో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా జాషువా సాంస్కృతిక సమైక్య అధ్యక్షులు చిలకల జగన్ సుందర్రావు రిటైర్డ్ ఎంఈఓ మాట్లాడుతూ ఈ దేశంలోని ప్రతి పౌరులకు సమాన హక్కు లు ఓటు హక్కు రాజ్యాంగంలో కల్పించిన మహనీయుడని కొని ఆడారు జాషువా సాంస్కృతిక సమైక్య కార్యదర్శి రెడ్డి బోయిన ప్రసన్నకుమార్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత ఆశయాలను సిద్ధాంతాలను రాజ్యాంగంలో పౌరులకు కల్పించిన హక్కులను కాపాడుకోవాల్సిన తరుణం ఆసన్నమైనదని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జాషువా సమైక్య కార్యదర్శి రెడ్డి బోయిన ప్రసన్నకు మార్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత ఆశయాలను సిద్ధాంతాలను రాజ్యాంగంలో పౌరులకు కల్పించిన హక్కులను కాపాడుకోవాల్సిన తరుణం ఆసన్నమైనదని పిలుపునిచ్చారు సభ్యులు పిడుగు విజయ్ టి వెంకట్ బక్క ప్రకాష్ కందుల దేవ మంద వెంకట్రావు సంపెంగుల దావీదు దళిత నాయకులు అమృతపూడి చిన్న రాములు కట్టెంపొడి నాగేశ్వరరావు బొంత కొర్నేలు ఎర్రగుంట్ల గుర్నాథం గుండాల వినోద్ నిడమలూరి ఆదాము అమృతపూడి ఇజ్రాయిల్ తదితరులు పాల్గొన్నారు.

## యాజమాన్య పద్ధతులు పాటించాలి: ఏవో సుగుణా బేగం



న్యూజండ్ల, మేజర్‌న్యూస్: ప్రస్తుతం వర్షాల నుంచి పంటలను కాపాడుకునేందుకు రైతులు వెంటనే యాజమాన్య పద్ధతులు పాటించాలని మండల వ్యవసాయ అధికారిణి షేక్ సుగుణా బేగం తెలిపారు.పంట చేలో వాన నీరు కాలువలు ద్వారా బయటకు వెళ్లేలా తక్షణ చర్యలు చేపట్టి, నేలవాలిన చిరుపొట్ట, పాలు పోసుకునే దశలో ఉన్న వరి పైరును నాలుగైదు దుబ్బులను కలిపి కట్టలుగా కట్టి నిలబెట్టుకోవాలని తెలిపారు.చిరు పొట్ట దశ లో ఉన్నట్లు అయితే పొలం లో నీరు తీసివేసి బూస్టర్ డోస్ గా ఎకరాకు 30 కిలోలు యూరియా మరియు 15 కిలోలు మ్యూరేట్ ఆఫ్ పొటాష్ వేసుకోవాలన్నారు. బి.పి.టి 5204 కోతకు సిద్ధముగా ఉన్నందున వెన్నుల మీద గింజ మొలకెత్తే అవకాశం ఉంది కనుక పైరుపై కూడా వెన్నులు తడిచేలాగా 5% ఉప్పు ద్రావణాన్ని(50 గ్రాములు/ లీటరునీటికి) పిచికారి చేసుకోవాలన్నారు.పడిపోయిన వరి పైరు మీద పొడ తెగులు ఉధృతి పెరగటానికి అవకాశం ఉంటుంది కనుక ప్రోపికోనజోల్ 1 మి.లీ లేదా హెక్సాకొనజోల్ 2 మి.లీ లేదా వ్యాలిడామైసిన్ 2 మి.లీ/లీటరు నీటికి కలుపుకొని పిచికారి చేసుకోవాలని సూచించారు. అపరాల పంటల్లో నీరు తీసేసి 3-4 రోజుల తరువాత 19.19.19 లేదా 13.0.45 ను 5 గ్రా లీటరు నీటికి మరియు ఫార్ములా-4 ను 2 గ్రా/ లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలని సూచించారు.

## అన్నం పరబ్రహ్మం స్వరూపం.. అన్నదాత సుఖీభవ



వినుకొండ, మేజర్‌న్యూస్: పట్టణంలోనీ పాత శివాలయం నందు దీక్ష ధరించినటువంటి స్వాములకు 29వ రోజు మోతుకూరి శ్రీనివాసరావు, నల్లబోతుల శివరామయ్య, బొల్ల చంద్రశేఖర్ ,కొప్పురా కాంతారావు, పోకూరి శ్రీనివాసరావు,ఓట్ల వంశీకృష్ణ ,ఆధ్వర్యంలో సద్దిని ఏర్పాటు చేశారు, కోదండ రామస్వామి దేవాలయంలో వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు .అనంతరం స్వాములకు స్వయంగా సద్ది ని వడ్డించారు.మాల ధరించిన స్వాములకు సద్దిని ఏర్పాటు చేసిన దాతలకు కమిటీ వారు చాలువ కప్పి మేమేంటో అందజేసి ధన్యవాదాలు తెలియజేశారు .ఈ సందర్భంగా సద్దిని ఏర్పాటు చేసిన దాతలు మాట్లాడుతూ అన్ని దానాల్లో అన్నదానం ఎంతో గొప్పదని కార్తీక మాసంలో మాల ధరించిన స్వాములందరికీ ఈ సద్ది కార్యక్రమాన్ని ఏర్పాటు చేయటం చాలా సంతోషంగా ఉందని అవకాశం కల్పించిన అయ్యప్ప అన్నదాన కమిటీ వారికి ధన్యవాదాలు అన్నారు.

## మిచౌంగ్ భాదితులను ఆదుకోవాలన్న జనసేన



పిడుగురాళ్ల రూరల్, మేజర్ న్యూస్: మండల జనసేన అధ్యక్షులు కామిశెట్టి రమేష్ మాట్లాడుతూ మిచౌంగ్ తుఫా న్ కారణంగా నష్టపోయిన రైతులకు నష్టపరి హారం చెల్లించాలన్నారు. మిరప పంటకు ప్రసిద్ధిగాంచిన ప్రాం తం పల్నాడులో ఆరుగాలం శ్రమించి, పండించిన పంట తుఫాన్ ప్రభావం వలన తీవ్రమైన నష్టం వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం యుద్ధ ప్రాతిప దికన పంట నష్టం అంచనా వేసి,తక్షణ సాయం కింద రైతులకు ఎకరాకు 20 వేల రూపాయలు అందిం చాలన్నారు .రైతే రాజు అని చెప్పుకునే ఈ ప్రభుత్వం రైతులకు చేసింది ఏమీ లేదని మండిపడ్డారు.ఇప్పటికైనా పంట నష్టం అంచనా వేసి రైతులకు న్యాయం చేయాలన్నారు.

## "సావిత్రి" నటన నేటి యువతరం నటులకు ఆదర్శనీయం...!!



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్:సహజనటి మరియు మహానటి సావిత్రి గారి నటన నేటి యువతరం నటులకు ఆదర్శనీయం... ఆమె దాతృత్వం వెలకట్టలనేదని సీనియర్ న్యాయవాది అనుమోలు జయరాం అన్నారు. బుదవారం మహానటి సావిత్రి జయంతి సందర్భంగా సత్తెనపల్లి పట్టణంలోని ఎన్.టి.ఆర్ కళాక్షేత్రంలో ఉన్న సావిత్రి విగ్రహానికి పూలమాలలను న్యాయవాది జొన్నలగడ్డ విజయ్, అనుమోలు జయరాం లు వేశారు. సీనియర్ న్యాయవాది పూజల వెంకట కోటయ్య మాట్లాడుతూ... సావిత్రి నటనాజీవితం నేటి యువ తరం నటీ, నటులకు ఆదర్శనీయం అన్నారు. ఆమె ఎంతో దాతృత్వ హృదయం కల్గిన మానవతావాది అని అన్నారు. ఈ కార్యక్రమంలో కూచిపూడి జీవ అచ్యుత రాజు, దివ్వెల శ్రీనివాసరావు, జై భీమ్ రావు భారత పార్టీ జిల్లా అధ్యక్షుడు న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్, వర్ల వెంకటేశ్వర్లు, నందిగం గురవయ్య (బాబు), నాగేశ్వరరావు, షేక్ మస్తాన్ వలి పాల్గొన్నారు.

## తుఫాను ముంపు బాధితులకు డాక్టర్ కోడెల ట్రస్ట్ అన్నదానం



పెద్దకూరపాడు, మేజర్‌న్యూస్: కష్టం వస్తే బాధితులకు అండగా నిలబడటంలో తాను ముందు ఉంటానని మరోసారి రుజువు చేశారు డాక్టర్ కోడెల శివప్రసాదరావు చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు యువ నేత డాక్టర్ కోడెల శివరాం.గత రెండు రోజులుగా రాష్ట్రాన్ని వణికిస్తున్న తుఫాను లో భాగంగా పల్నాడు జిల్లా, సత్తెనపల్లి నియోజకవర్గం, ముప్పాళ్ళ మండలం గొల్లపాడు యానాది కాలనీ లోని తుఫాను ముంపు బాధితులకు డాక్టర్ కోడెల శివప్రసాదరావు చారిటబుల్ ట్రస్ట్ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కాలనీలో ముంపుకు కి గురై తినడానికి తిండి లేక ఇబ్బందులు పడుతున్నారని కార్యకర్తల ద్వారా విషయం తెలుసుకున్న సత్తెనపల్లి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకులు యువ నేత డాక్టర్ కోడెల శివరామ్ స్వర్గీయ డాక్టర్ కోడెల శివప్రసాదరావు చారిటబుల్ ట్రస్ట్ తరఫున యుద్ధ ప్రాతిపదికన అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి నిర్వాసితులకు భోజన ఏర్పాట్లను చేశారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంలో కోడెల ట్రస్ట్ ఎల్లప్పుడూ ముందుం టుందని యువనేత డాక్టర్ కోడెల శివరాం తెలిపారు. అదేవిధంగా తుఫాను కారణంగా పంట నష్టపోయిన రైతాంగానికి ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకొని చేయూతనందించాలని కోడెల శివరాం ప్రభుత్వాన్ని కోరారు.

## బీసీలకు సరైన గుర్తింపు కోసమే కులగణన: ఎమ్మెల్యే నంబూరు



పెదకూరపాడు, మేజర్‌న్యూస్: అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా అమరావతి మండల పరిషత్ కార్యాల యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం రాష్ట్రంలో బీసీలకు సరైన గుర్తింపు కల్పించేందుకు కులగణన చేపట్టినట్టు పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు అన్నారు. అమరావతి మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన కులగణన అవగాహన సదస్సులో ఎమ్మెల్యే నంబూరు శంకరరావు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ.. సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, చట్టసభల్లో ప్రాతినిధ్యం వంటి వాటిలో న్యాయం జరిగేందుకే కులగణన చేపడుతున్నట్టు చెప్పారు. ఈ నెల 9వ తేదీ నుంచి 18వ తేదీ వరకు ప్రతి గ్రామంలో సర్వే జరుగుతందన్నారు. వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది సాయంలో కులగణన చేపట్టనున్నట్టు తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా వాలంటీర్ వ్యవస్థ రాష్ట్రంలో ఉందని. తద్వారా కులగణన చాలా సులభమవుతుందన్నారు. కులగణణలో ప్రజలు కూడా నిజాయితీగా తమ వివరాలను అందజజేయాలని కోరారు. ఏ గ్రామంలో ఉంన్నవారు అక్కడే కులగణనలో పాల్గొనాలన్నారు. కులగణన వల్ల సంక్షేమ పథకాలు సక్రమంగా అందించే వెసులుబాటు ఉంటుందన్నారు. ఎన్నికలు, ప్రభుత్వ, నామినేటెడ్ పదవులను కూడా జనాభా ప్రాతిపదికన అందించే అవకాశముంటుందన్నారు. అన్ని వర్గాలకు రిజర్వేషన్ల ఆధారంగా పదవులు కల్పిం చిన ఘనత సీఎం జగన్ దేనన్నారు. గత నాలుగేళ్లలో తమ ప్రభుత్వం బీసీలకు అధిక ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. కుల జనాభా స్పష్టంగా తెలిస్తే.. వారికి దక్కాల్సిన ఫలాలు సక్రమంగా అందుతాయన్నారు.

# బడుగు వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ : శివనాగ మనోహర్ నాయుడు



గుంటూరు, మేజర్ న్యూస్ : పేద, బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారని నగర మేయర్ కావటి శివనాగ మనోహర్ నాయుడు గారు అన్నారు. బుధవారం అంబేద్కర్ గారి 67వ వర్ధంతిని పురస్కరించుకొని యం. యల్.ఏ మద్దాలి గిరిధర్ గారితో కలిసి లాడ్జ్ సెంటర్ నందలి ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, భారతదేశం బిన్నత్వంలో ఏకత్వం కలిగిన దేశమని, అటువంటి భారతదేశంలో రాజ్యాంగం రచించి అణగారిన వర్గాల వృద్ధికి కృషి చేశారన్నారు. ప్రపంచంలోని అభివృద్ధి చెం దిన దేశాల రాజ్యాంగాలను పరిశీలించి, మన దేశా నికి తగిన విధంగా రాజ్యాంగాన్ని రచించార న్నారు. అంబేద్కర్ భారతదేశం లోనే కాక ప్రపంచాదే శాలలో కూడా అపరమేదావని పేరుగాం చారన్నారు. భారతదేశంలో ఉన్న అంటరానితనం వంటి నీచ సంస్కృ తిని రూపుమాపుటకు ఆయన ఎంత గానో కృషి చేశారని, వెనుకబడిన వర్గాల ప్రజలకు కూడా అందరితో పాటు సమాన హక్కులు కల్పించారన్నారు. గౌరవ ముఖ్యమంత్రి వర్యులు కూడా బి.ఆర్ అంబేద్కర్ గారి బాటలో నడుస్తూ, పేద బడుగు బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతి ఎంతగానో కృషి చేస్తూ, వారి అభివృద్ధికి పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నా రన్నారు. కావున ప్రతి ఒక్కరూ అంబేద్కర్ గారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని తెలియచేశా రు. ఈ కార్యక్రమంలో యం. యల్.ఏ మాట్లాడు తూ, బి.ఆర్ అంబేద్కర్ గారు మహోన్నతమైన వ్యక్తి అని, ఆయన చిన్నతనంలో అనుభవించిన అంటరానితనాన్ని రూపుమాపుటకు ఎంతగానో కృషి చేసి సాధించారన్నారు. తన చిన్నతనంలో చదువుకొనుటకు ఎంతగానో కష్టపడ్డారని, వాటినన్నింటిని అధిగమించి బాగా చదివి, ప్రపంచ మేధావిగా పేరుగాంచారన్నారు. అంబేద్కర్ గారు ఏదో ఒక వర్గానికి చెందిన వ్యక్తి కాదని, ఆయన అందరు అనుభవిస్తున్న బాధలను ప్రత్యక్షంగా చూసి, వారి కోసం రాజ్యాంగాన్ని రచించార న్నారు. స్వాతంత్ర్యం వచ్చాక భారతదేశానికి మొట్ట మొదటి న్యాయశాఖ మంత్రిగా కూడా పని చేశారని తెలియచేశారు. ఇటువంటి మహోన్నతమైన వ్యక్తులను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని తెలియచేశారు. సదరు కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయాల పరిషత్ చైర్మన్ మందపాటి శేషగిరిరావు,వివిధ డివిజన్ల కర్పోరేటర్లు బోడపాటి ఉషారాణి కిషోర్ కుమార్, మల్లెబోయిన శ్రీవల్లి, ఈచంపాటి వెంకటకృష్ణ,వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు,డైరెక్టర్లు,దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషిచేసిన అంబేద్కర్ : నిమ్మల శేషయ్య



గుంటూరు, మేజర్ న్యూస్ : డాక్టర్ నిమ్మల శేషయ్య కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ నిమ్మల శేషయ్య మాట్లాడుతూ భారతదేశంలో అణగారిన వర్గాల వారి సంక్షేమం కోసం, వారి అభివృద్ధి కోసం అనేక పోరాటాలు చేసిన వ్యక్తి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల కోసం బిఆర్ అంబేద్కర్ చేసిన సేవలు మరువలేని అన్నారు. అస్పృశ్యత, అంటరానితనం నివారనే నా జన్మ హక్కుని నినదించి, స్వాతంత్రోద్యమ, జాతీయోద్యమంలో గాంధీ మహాత్ముడు తప్ప మరెవరు కలిసి రాని కాలంలో దళితులందరి కోసం పోరాటం చేసిన మహనీయుడు బాబాసాహెబ్ అంబేద్కర్ కొనియాడారు. చిన్నతనం నుండి అనేక రకాలుగా అవమానాలకు గురికాబడి అంటరానితనం పై తనదైన శైలిలో నాయకునిగా ఎదిగి భారత దేశ ప్ర ప్రథమ న్యాయశాఖ మంత్రిగా, రాజ్యాంగ నిర్మాతగా ఆయన జీవన విధానం నేటి తరానికి ఆచరణీయమన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగమే దేశమంతా పాటిస్తూ గౌరవిస్తున్నారు అన్నారు. అన్న ఎన్టీఆర్ పార్టీ స్థాపించిన నాటి నుంచి అంబేద్కర్ లాంటి మహనీయుల ఆదర్శంగా తీసుకుని వారి వర్గాల వారికి అండగా నిలిచారు అన్నారు. అన్న నందమూరి తారక రామారావు దగ్గర నుండి నేటి చంద్రబాబు వరకు దళిత వర్గాలకు పెద్దపీట వేసిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కుతుందన్నారు. రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా దళిత వర్గాలకు చేయుట నిచ్చిన పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు. గత నాలుగున్నర సంవత్సరాలుగా జగన్ రెడ్డి పాలనలో అంబే ద్కర్ రాజ్యాంగానికి బదులు రాజారెడ్డి రాజ్యాం గం అమలు చేస్తూ కక్షా, ప్రతీకారాలతో పాలన సాగిస్తున్నాడు అన్నారు. జగన్ రెడ్డి పాలనలో ఎక్కువ శాతం దళిత వర్గాల వారే బాధింపబడ్డారన్నారు. ఆంధ్ర రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగం అమలు కావాలి అంటే తిరిగి చంద్ర బాబుని ముఖ్యమంత్రి చేసుకోవటమే మన ముందు ఉన్న కర్తవ్యం అన్నారు. ఈ కార్యక్రమం లో టి ఎన్ టి యు సి రాష్ట్ర కార్యదర్శి యాద్దూరి నిరీక్షణ రావు, కట్టేపోగు వెంకయ్య, శంకర్, మరియు పార్టీ కార్యకర్తలు, అభిమానులు, పాల్గొనటం జరిగింది.

# తుఫాను ప్రభావంతో వ్యవసాయం అతలాకుతలం : మార్కండేయ బాబు






చేబ్రోలు, మేజర్ న్యూస్ : పొన్నూరు నియోజకవర్గం చేబ్రోలు మండలంలోని మంచాల, చేబ్రోలు, గుండవరం,శీరంగాపురం,తోట్లపాలెం గ్రామాలలో మిస్సింగ్ తుఫాన్ కారణంగా వరి పంట దెబ్బతిని నీట మునిగిన పొలాలను పరిశీలించిన జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి పొన్నూరు నియోజకవర్గ సమన్వయకర్త వడ్రాణం మార్కండేయ బాబు పలు వురు నేతలు బుధవారం పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వడ్రాణం మాట్లాడుతూ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి రైతులు ఇబ్బందికి కారణం.విపత్తు సమయంలో మీనమేషాలు లెక్కించకుండా ఉపశమన చర్యలు చేపట్టాలి.నీట మునిగిన పొలాలను నష్టపోయిన రైతులకు తక్షణమే వ్యవసాయ అగ్రికల్చర్ అధికారులు, మండల అధికారులు పొలాలను సందర్శించి వారికి దాదాపు ఎకరాకు రూ. 50,000/- నుంచి రూ. 60,000/- వరకు పంట నష్టం ఇవ్వాలని చెప్పేసి కూడా జనసేన పార్టీ తరుపున డిమాండ్ చేశారు.ప్రభుత్వం తక్షణం స్పందించి రైతులను అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చేబ్రోలు మండల అధ్యక్షులు చందు శ్రీరాములు గారు,చేబ్రోలు మండల ఉపాధ్యక్షుడు నారికెళ్ళ కృష్ణయ్య ,,గుంటూరు జిల్లా కార్యదర్శి మేకల రామయ్య , పొన్నూరు నియోజకవర్గ ఐటీ కోఆర్డినేటర్ మండలనేని రాజేష్, మంచాల గ్రామ అధ్యక్షుడు శ్రీ అన్నదాసు రామకృష్ణ, మంచాల గ్రామ ఉపాధ్యక్షులు కోట రాంబాబు, చేబ్రోలు మండల కార్యవర్గ సభ్యులు సుజిత్, బండి హరి గారు, వరికుటి చిరంజీవి, రేపల్లె రాంబాబు, అంకమ్మ రావు ,సుబ్బారావు గారు, వెంకటేశ్వరావు, నాగబాబు, రేణు బాబు , బాలాజీ ,శివరామకృష్ణ వంశి, భాను, పవన్, నాగరాజు,శివరామకృష్ణ గ్రామ అధ్యక్షులు,ఉపాధ్యక్షులు, జనసైనికులు మరియు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

గుంటూరు, మేజర్ న్యూస్ : గుంటూరు నగరంలోని జిల్లా పరిషత్ కార్యాలయంలోరాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా గుంటూరు జిల్లా పరిషత్ కార్యాలయం నందు అంబేద్కర్ చిత్రపటానికి పూలు సమర్పించి నివాళులర్పించిన ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ చైర్ పర్సన్ శ్రీమతి కత్తెర హెని క్రిస్టినా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ అకౌంట్స్ ఆఫీసర్ శ్రీ శ్రీనివాసరావు జిల్లా పరిషత్ పరిపాలనా అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# చంద్రబాబుపై సీఐడీ పీటీ వారెంట్లు..తోసిపుచ్చిన ఏసీబీ కోర్టు

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : తెదేపా అధినేత చంద్రబాబు)పై సీఐడీ దాఖలు చేసిన పీటీ వారెంట్లను విజయవాడలోని ఏసీబీ కోర్టు తోసిపుచ్చింది. చంద్రబాబు జైలులో ఉండగా ఇన్నర్ రింగ్ రోడ్డు, ఫైబర్ నెట్ కేసుల్లో విచారించాలని సీఐడీ పీటీ వారెంట్లు దాఖలు చేసింది. దీనిపై విచారణ చేపట్టిన ఏసీబీ కోర్టు.. చంద్రబాబు బెయిల్‌పై ఉన్నందున వారెంట్లు నిరర్థకమవుతాయంటూ వాటిని తోసిపుచ్చింది.

# ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుక



గుంటూరు రూరల్, మేజర్ న్యూస్: గుంటూరు మండలం చినపలకలూరు గ్రామ ఎస్సీ కాలనీలో భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించినారు. గుంటూరు రూరల్ మండల జడ్పిటిసి సభ్యులు %a% వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమ్మల సుబ్బారావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. గుంటూరు రూరల్ మండల మాజీ వైస్ ఎంపీపీ దాసరి నాగరాజు, మాజీ సర్పంచ్ తోట నాగేశ్వరరావు, మాజీ సొసైటీ చైర్పర్సన్ తంగిళ్ళ నాగేశ్వరరావు, కటారి రాయప్ప, ఉరుము శ్రీనివాసరావు, ఉరుము వేమయ్య, నరేష్ బందలపాటి, విపర్ల గోపి , విపర్ల అనిల్ కుమార్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి



గుంటూరు మేజర్ న్యూస్ : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతిని పురస్కరించుకొని బుధవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టిడిపి ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర (నాని) వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కోవెలమూడి రవీంద్ర (నాని) మాట్లాడుతూ అంబేద్కర్ అందరికీ సమాన విద్య,ఆరోగ్యం,ఉపాధి, రక్షణ, నివాసం మరియు భావ ప్రకటనకు సమ న్యాయం రాజ్యాంగంలో పొందుపరిచిన భారత పిత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. సమ సమాజనిర్మాణంలో బాబాసాహెబ్ ను ప్రపంచ దేశాలు మరియు ఐక్యరాజ్య సమితి "సింబల్ ఆఫ్ నాలెడ్జ్"గా గుర్తించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో దర్శనపు యాకోబు,లాం వర్దన్ రావు , మార్కొకోటేశ్వరావు,ధర్మ తేజ, ఈరెంటి వర ప్రసాద్, చిన్న బాజీ, హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

# తుఫాన్ బాధితులను ఆదుకోవాలి. సిపిఐ ఎంఎల్ లోకం భాస్కరరావు

దుగ్గిరాల మేజర్ న్యూస్ : దుగ్గిరాల మండలం లో గత రెండు రోజులుగా కురిసిన వర్షాలకు నీటమునిగిన పంటపొలాల వలన రైతులు ,కౌలు రైతులు తీవ్రంగా నష్టపోయారని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ నాయకులు లోకం భాస్కర రావు అన్నారు. బుధవారం వర్షం తాకిడికి గురైన పంట పొలాలను పరిశీలించి ,మాట్లాడుతూ మండలంలో వరి, మినుము పెసర పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు. నష్టపోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించాలని, తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల ద్వారా గిట్టుబాటు ధరకు కొనుగోలు చేయాలని అన్నారు .తుఫాన్ కు నష్టపోయిన ప్రజలను ఆదుకొని తక్షణమే సహాయం చేయాలని లోకం భాస్కరరావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## పునరావాస కేంద్రాలు ఏర్పాటు

గుంటూరు, మేజర్ న్యూస్ : జిల్లాలో మిచాంగ్ తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాల్లో ప్రజలకు ఇబ్బందులు లేకుండా అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పించి ఆహారం అందించాలని జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం రాత్రి కలెక్టరేట్ వీసీ సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి, సంయుక్త కలెక్టర్ జి రాజకుమారి తో కలసి జిల్లా అధికారులు, ప్రత్యేక అధికారులు, మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ మిచాంగ్ తుఫాను ప్రభావంతో గత 36 గంటలుగా జిల్లాలో 200 మి.మి ల వర్షాపాతం నమోదు అయ్యిందని, మంగళవారం రాత్రి భారీ వర్షం కురిసే అవకాశం ఉన్నందున మండలస్థాయి ప్రత్యేక అధికారులు, తహశీల్దార్లుల, ఎంపీడీవోలు ప్రజలకు ఇబ్బందులు కలగకుండా నిరంతరం అప్రమత్తంగా ఉంటూ అవసరమైన సహాయక చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో గుంటూరు వెస్ట్ మండలంతో పాటు, పెదకాకాని, ప్రత్తిపాడు తదితర ప్రాంతాల్లో వర్షాలు వలన ఇళ్ళలోకి నీరు వచ్చిన 750 మందిని పునరావాస కేంద్రాలకు తరలించటం జరిగిందని, వీరికి రాత్రి బస కోసం కేంద్రాల్లో పూర్తి స్థాయిలో మ్యాట్ లతో పాటు, విద్యుత్ సౌకర్యం, మరుగుదొడ్లు వసతులు కల్పించాలన్నారు. వేడి వేడి ఆహారంతో పాటు, చిన్న పిల్లలకు పాలు సరఫరా చేయాలన్నారు. బుధవారం ఉదయం కూడ వారికి ఆహారం అందించాలన్నారు. భారీ వర్షాలు వలన కొన్ని ప్రాంతాల్లో పోలాల్లోకి నీరు చేరిందని, బుధవారం ఉదయం నుంచే నీటిని వెలుపలకు పంపేలా ఇరిగేషన్, డ్రైనేజీల విభాగం అధికారులు స్థానిక రైతులను సమన్వయం చేసుకొని చర్యలు తీసుకోవాలన్నారు. పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల్లో వర్షాల వలన ఆహారం సిద్ధం చేసుకోవటానికి ఇబ్బంది ఉన్న ప్రజలకు వెంటనే ఆహారం అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి కె చంద్రశేఖరరావు, వ్యవసాయశాఖ అధికారి నున్న వెంకటేశ్వర్లు, ఇరిగేషన్ ఎస్ఈ ఉమామహేశ్వరరావు, పంచాయితీరాజ్ ఎస్ఈ బ్రహ్మయ్య, డీఎంహెచ్ శ్రావణ బాబు, ఉద్యానశాఖ అధికారి రవీందర్, జిల్లా పౌరసరఫరాల అధికారి కోమలి పద్మ, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజరు జి లక్ష్మీ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## తాడేపల్లి లో ఘనంగా అంబేద్కర్ 67వ వర్ధంతి వేడుకలు



తాడేపల్లి మేజర్ న్యూస్ : ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ 67వ వర్ధంతి వేడుకలు బుధవారం తాడేపల్లిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి వైసీపీ తాడేపల్లి పట్టణ అధ్యక్షులు బి.వేణు, జిల్లా కార్యదర్శి డేవిడ్ రాజ్ తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా వైసీపి తాడేపల్లి పట్టణ ఎస్సి సెల్ అధ్యక్షులు ముదిగొండ ప్రకాష్ ఆధ్వర్యంలో బుధవారం తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట ఉన్న అంబేద్కర్ విగ్రహానికి వైసీపీ తాడేపల్లి పట్టణ అధ్యక్షులు బుర్రముక్కు వేణుగోపాల స్వామి రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదుల ముడి డేవిడ్, కళ్ళం రాజశేఖర్ రెడ్డి, పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా సోషల్ మీడియా అధ్యక్షులు మేకా వెంకటరామిరెడ్డి, గుంటూరు జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు మేడ వెంకటేశ్వరరావు తాడేపల్లి పట్టణ బీసీ.ఎస్టీ.మైనార్టీ.అధ్యక్షులు బత్తుల దాసు,బాలసాని అనిల్,సయ్యద్ రసూల్,తాడేపల్లి పట్టణ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి చిలుకోటి శ్రీనివాస మధు, పార్టీ సీనియర్ నాయకులు కురగంటి ఉదయరాజు, సింహాద్రి గోపి, నాసర్ వలి, అంజి, కోటేశ్వరావు, కొండా,గుత్తి అశోక్, బోయినపల్లి రాజు, ఎనుబేరి నరేష్,శ్యామ్,పప్పి,శ్యామ్, రాజు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## తుఫానుతో అతలాకుతలమైన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

గుంటూరు, మేజర్ న్యూస్ : మిగ్ జాం తుఫాను ప్రభావంతో అతలాకుతలమై తీవ్రంగా నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని భారత రాష్ట్ర సమితి ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు డాక్టర్ తోట చంద్రశేఖర్ పేర్కొన్నారు.కోస్తా జిల్లాల తో పాటు గోదావరి జిల్లాల్లో గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల చేతికొచ్చిన ధాన్యం,అరటి,జొన్న పంటలు నీట మునిగి వేలాది ఎకరాల్లో పంట నష్టం వాటిల్లిందని తోట ఆందోళన వ్యక్తం చేశారు. ప్రకృతి విపత్తులు మిగిల్చిన నష్టంతో రైతులు కుదేలౌతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎటువంటి నిబంధనలు లేకుండా తడిసిన,నేలకొరిగిన ధాన్యాన్ని ప్రభుత్వం మానవతా దృక్పథంలో కొనుగోలు చేసి వారిని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. కుండపోత వర్షం, ఈదురు గాలులకు చెట్లు,విద్యుత్ స్థంబాలు విరిగి పడిపోయాయన్నారు.తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో భారాసా శ్రేణులు ప్రజలకు అవసరమైన సహాయక చర్యల్లో పాల్గొనాలని తోట పిలుపునిచ్చారు.

## దళిత బడుగు బలహీనవర్గాల వికాసానికి పాడుపడిన మహా నేత బి.ఆర్ అంబేద్కర్



తుళ్లూరు మేజర్ న్యూస్. భారత రాజ్యాంగ నిర్మాత భారత రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి పురస్కరించుకొని వైసీపీ నేతలు నివాళులర్పించారు బుధవారం మండల కేంద్రం తుళ్లూరులో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం వైసిపి సీనియర్ నాయ కుడు శృంగారపాటి సందీప్ మాట్లా డుతూ బడుగు బలహీన వర్గాల దళిత వర్గాల కోసం నిరంతరం పాటుపడిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబే ద్కర్ అని కొనియాడారు ఆయన ఆశ యాలని లక్ష్యంగా తీసుకొని ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి పేద వర్గాల కోసం అణగారిన వర్గాల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టడమే కాకుండా వారికి అండగా నిలుస్తున్న మహా నేత జగన్మోహన్ రెడ్డిని అన్నారు అంతేకాకుండా రాజకీ యంగా ఆర్థికంగా తన అక్కున చేర్చుకుని ప్రజల మనిషిగా తెలుగు వారి గుండెల్లో చిరస్థాయిగా నిలి చిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి అందరూ తోడుండాలని పిలుపునిచ్చారు అంబేద్కర్ ఆశయా లను నిరంతరం అమలు చేస్తున్న జగన్మోహన్ రెడ్డికి అండగా నిలవాలని కోరారు ఈ కార్యక్ర మంలో మండల వైసిపి సీనియర్ నాయకులు కొప్పుల శేషగిరి ఎన్ నాగేంద్ర, జె రాంబాబు, దాములూరి పోతురాజు తదితరులు పాల్గొని అంబే ద్కర్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకుని వెళ్లాలని అదేవిధంగా ప్రజా సంక్షేమం కోసం పాటుపడు తున్న ముఖ్యమంత్రి కి అండగా నిలవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో పలువురు వైసీపీ నేతలు సీనియర్ కార్యకర్తలు పాల్గొన్నారు

## అంబేద్కర్ ఆశయ సాధన భారతీయ జనతా పార్టీ తోనే సాధ్యం : బ్రహ్మయ్య



తుళ్లూరు మేజర్ న్యూస్ : అంబేద్కర్ ఆశయాలను భారతీయ జనతా పార్టీ తూచా తప్పకుండా పాటి స్తుందని తాడికొండ నియోజకవర్గ బిజెపి కన్వీనర్ కంతేటి బ్రహ్మయ్య పేర్కొన్నారు బుధవారం తుళ్లూరులో బి ఆర్ అంబేద్కర్67 వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలదండ వేసి నివాళులర్పించారుఅనంతరము భారతీయ జనతా పార్టీ తాడికొండ నియోజకవర్గ కన్వీనర్ కంతేటిబ్రహ్మయ్య మాట్లాడుతూగతంలో దేశాన్ని పరిపాలించినటువంటి పార్టీలు అంబేద్కర్ కు సముచిత స్థానము ఇవ్వలేదు స్త్రీలు .కార్మికులు. రైతులు. దళిత గిరిజనులకు. సరైన ప్రాముఖ్యం లభించలేదు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రైతులు. స్త్రీలు. గిరిజనులు. బలహీన వర్గాలు వారు అన్ని రంగాలలో అభివృద్ధి చెందడానికి వారి వారి వృత్తుల్లో కూడా పురోగతిసాధించడానికి రాజ్యాంగంలో అనేక నియమ నిబంధనలు పొందుపరిచినారు వీటిని భారతీయ జనతా పార్టీ 2014లో అధికారంలోకి రాగానే అమలుపరిచే విధముగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పార్లమెంట్లో ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగిస్తూ సమాజంలో దళితులు గిరిజనులు మహిళలు అభివృద్ధికి భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం కృషి చేస్తుందని హామీ ఇచ్చారు మరియు అంబేద్కర్ ఆశయాలను రాజ్యాంగాన్ని తూచా తప్పకుండా అమలు చేస్తామని ప్రకటించారని తాడికొండ అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ కంతేరు బ్రహ్మయ్య అన్నారు కొన్ని రాజకీయ పార్టీలు భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రాగానే భారతీయ జనతా పార్టీ మతతత్వ పార్టీ అని దుష్ప్రచారాన్ని ప్రారంభించాయి ఈ ప్రచారాన్ని తిప్పికొడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గారు దేశభక్తి నా మతము భారత రాజ్యాంగము నా మత గ్రంథము అని రాజ్యాంగం ప్రకారం తన పరిపాల న నిర్ణయాలు ఉంటాయని నరేంద్ర మోడీ ప్రక టించి పరిపాలిస్తున్నారు ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ తుళ్లూరు మండల ఎస్సీ మోర్చా అధ్యక్షుడు చెవుల శ్రీకాంత్ కంతేటి ప్రవీణ్ సింహాద్రి శ్రీనివాస్ గౌడ్ కే శ్రీనివాసరావు జి సదాశివరావు పాల్గొన్నారు.

## మైచెంగ్ తుఫాన్ తో భారీ నష్టం..నేలకొరిగిన వరి, అరటి, తోటలు



తుళ్లూరు మేజర్ న్యూస్ : మైచాంగ్ తుఫాను కారణంగా రాజధాని ప్రాంతంలోని వడ్డమాను హరిచంద్రపురం గ్రామాలకి చెందిన వరి అరటి తోటలు నేలకొరిగాయి వంద కిలోమీటర్ల కు పై పెను గాలులు వేయడంతో చేతికొచ్చిన పంట నీళ్ల పాలయ్యాయి ఆరుగాలం కష్టించి శ్రమించిన పంట పదాలు నీటమనిగటంతో రైతుల గుండెల్లో రాయి పడినట్లు అయింది లక్షల రూపాయలు ఖర్చు చేసి కళ్ళముందే చేతికొచ్చిన పంట నేలకొరకటంతో రైతు గుండె చేరువయ్యింది సుమారుగా 500 ఎక రాలకు పైగా వరి 50 ఎకరాలకు పైగా అరటి తోటలో నీట మునిగాయని తీవ్ర నష్టం వాటిల్లిందని రైతులు వాపోయారు తక్షణమే వ్యవసాయ శాఖ స్పందించి పం ట నష్టాన్ని నమోదు చేసుకొని రైతులకు తగిన విధంగా న్యాయం చేయాలని మార్కెటింగ్ యాడ్ కమిటీ డైరెక్టర్ దాసరి రంగారావు అధికారులను కోరారు అదేవిధంగా రైతులు తమకు న్యాయం చేయాలని ఎంతో వ్యయ ప్రయాసులకు గురై పండించిన పంట చేతికి రాకపోవడం ఆర్థికంగా తీవ్రం నష్టం వాటిల్లుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ప్రభుత్వం తక్షణమే పంట నష్టాన్ని అంచనా వేసి న్యాయం చేయాలని కోరుతున్నారు అదేవిధంగా పెద్దపరిమి గ్రామంలో పత్తి జొన్న మినుము పంటలకు నష్టం వాటిలినట్లు రైతులు తెలిపారు రాజధాని ప్రాంతంలో ఈ మూడు గ్రామా లు మాత్రమే వ్యవసాయ భూములుగా ఉన్నాయని వ్యవసాయం మీద ఉన్న ఆపేక్షతో తప్పని పరిస్థి తుల్లో వ్యవసాయం చేస్తున్నామని వ్యవసాయమే జీవనావధిగా జీవిస్తున్న రైతు కుటుంబాలకు తుఫాన్ శాపంలా మారిందని ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు భవిష్యత్తులో వ్యవసాయం చేయాలంటే భయంగా ఉందని ప్రభుత్వాలు పెద్ద ఎత్తున రైతు లకు అండగా నిలవకపోతే భవిష్యత్తులో వ్యవసా యం చేయటం కష్టమవుతుందని వ్యవసాయం చేసే వారి సంఖ్య నానాటికి తగ్గిపోతుందనటానికి ఇదొక నిదర్శనమని రైతులు ఆవేదన వ్యక్తం చేశా రు రైతాంగాన్ని ఆదుకునే విధంగా ప్రభుత్వం చర్య లు తీసుకోవాలని పలువురు రాజకీయ నాయకులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## ఐలాండ్ సెంటర్ ను అంబేద్కర్ సెంటర్ గా నామకరణం చేసిన ఎమ్మెల్యే కిలారి



పొన్నూరు మేజర్ న్యూస్ : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా స్థానిక ఐలాండ్ సెంటర్లోని అంబేద్కర్ విగ్రహానికి బుధవారం పలువురు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అంబేద్కర్ విగ్రహానికినివాళులర్పించిన కిలారి వెంకట రోశయ్య ఐలండ్ సెంటర్‌ను డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సెంటర్‌గా నామకరణం చేసి గెజిట్‌ను అంద చేశారు. గత పాలకులు కొన్ని సంవత్సరాలుగా చేయలేని పనిని ఎమ్మెల్యే కిలారి చేసి అంబేద్కర్ సెంటర్ గా నామ కరణం చేయడాన్ని జై భీమ్ కమిటీ తోపాటు పొన్నూరు నియోజకవర్గ ప్రజానీ కం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ ధర్మశాస్త్ర పండితుడు, భారత రాజ్యాంగ నిర్మాత, రాజకీయ నేత, స్వతంత్ర భారత తొలి న్యాయ శాఖా మంత్రి, జాతీయోద్యంలో దళిత నాయకుడు, వృత్తి రీత్యా న్యాయవాది, భౌద్ధుడు, తత్వ శాస్త్రవేత్త, మానవశాస్త్ర అధ్యయనకర్త, చరిత్రకారుడు, ప్రసంగిడు, రచయిత, అర్థశాస్త్రవేత్త, పండితుడు, సంపాదకుడు, విప్లవకారుడు, బౌద్ధ ధర్మ పునరుద్ధరణకర్త ఇలా అంబేద్కర్ గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే నన్నారు. దానికి ఐలాండ్ సెంటర్కు అంబేద్కర్ సెంటర్ గా నామకరణం చేయడం సముచితమైన నిర్ణయమని ఎన్నో ఏళ్లుగా నెరవేరని ప్రజాకాంక్ష ప్రస్తుతం నెరవేరటం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఆ మహానుభావుడుకు ఘనమైన నివాళులు అర్పించారు.

# తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి



పొన్నూరు మేజర్ న్యూస్ : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా బుధవారం పొన్నూరు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, సంఘం డైరీ చైర్మన్ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. పొన్నూరు పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ధూళిపా ళ్ల నరేంద్ర కుమార్ మాట్లాడు తూ రాజ్యాంగ నిర్మాత దళిత పేద బడుగు బలహీన వర్గాల ఆరాధ్య దైవం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరికీ స్ఫూర్తిదాయకమన్నారు. సిద్ధాంతం కోసం తన జీవితాన్ని సైతం త్యాగం చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పొన్నూరు పట్టణ అధ్యక్షులు పఠాన్ అహ్మద్ ఖాన్, పొన్నూరు నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షులు పఠాన్ ఫైరోజ్ ఖాన్, పొన్నూరు పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు తోటకూర నరేష్, పొన్నూరు నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎద్దు సోంబాబు, రైతు విభాగ ప్రధాన కార్యదర్శి బొర్రు రామారావు, పొన్నూరు మండల పార్టీ అధ్యక్షులు బండ్లమూడి బాబురావు, మాదాల వెంకటేశ్వరరావు, ఆరె వరప్రసాద్, బాజీ సాహెబ్, ఫైజుల్లా ఖాన్, మొవ్వ వెంకటకృష్ణ, వీరయ్య, గోవతోటి రాంబాబు, ఇస్మాయిల్, ఏలీషా, వీరబాబు, తోటకూర నరేష్, లాడెన్,విజయ్, సుబ్రహ్మణ్యం, ఏసుపాదం, కోటి, సుభాని, వినోద్ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# తాడేపల్లిలో టిడిపి ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు







తాడేపల్లి మేజర్ న్యూస్ : తాడేపల్లి మండల టిడిపి ఆధ్వర్యంలో బుధవారం భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ 67వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వ హించారు.అంబేద్కర్ విగ్రహానికి టీడీపీ తాడేపల్లి మండల అధ్యక్షులు అమరా సుబ్బారావు. తదిత రులు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పిం చారు. బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతిని పురస్క రించుకొని బుధవారం తాడేపల్లి టీడీపీ మండల కార్యాలయం కుంచనపల్లిలో టీడీపీ తాడేపల్లి మండల అధ్యక్షులు అమరా సుబ్బారావు ఆధ్వర్యం లో అంబేద్కర్ చిత్రపటానికి నేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా అమరా సుబ్బారావు మాట్లాడుతూ దేశానికి రాజ్యాంగాన్ని అందించిన అంబేద్కర్ సేవలను ఎప్పటికీ ప్రజలు మరిచిపోరని అన్నారు. ఈ కార్య క్రమంలో టీడీపీ మంగళగిరి నియోజకవర్గ పరిశీల కులు ముమ్మడి సత్యనారాయణ,రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు దోప్పలపూడి జ్యోతి బసు, తాడేపల్లి మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి తురక ఏలి యా, తాడేపల్లి మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్య దర్శి ప్రాతూరు దిబ్బయ్య, మంగళగిరి నియోజక వర్గ సాంస్కృతి విభాగ అధ్యక్షులు బాణావత్ శ్రీనివాస్ నాయక్,పఠాన్ జానీ ఖాన్,కామినేని సాంబశివరావు, దాశెట్టి అరుణ, కంచర్ల రంగారావు, శంకర శెట్టి పిచ్చియ్య, అరవపల్లి శ్రీనివాస్,షేక్ నాగుల్, కొలంటి మహేశ్వరరావు, నూతక్కి నాగేశ్వర రావు, కుక్క మళ్ళ వేలంగిని, బుల్ల మరియ దాసు, సొంటి సత్యనారాయణ, భూక్య బాలాజీ నాయక్, కావూరి రాకేష్, కాలే కనకరాజు, తప్పట్ల రాజు, మారుమక అనిల్,తదితరులు పాల్గొన్నారు.

# తుఫాను బాధితులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి



పెదకాకాని మేజర్ న్యూస్ : తుఫాన్ వల్ల నష్టపో యిన బాధితులను ప్రభుత్వం వెంటనే ఆదుకో వాలని పెదకాకాని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వలివేటి మురళి పేర్కొన్నారు మిచౌంగ్ తీవ్ర తుపాన్ వల్లన పెదకాకాని మండలం పెదకా కాని గ్రామం జాతీయ రహదారి ప్రక్కన వున్న సుం దరయ్య కాలనీలో ఇండ్ల లోనికి నీరు పోయి ప్రజ లు బయటకు రావటికి ఇబ్బందులను చూసిన పెద కాకాని గ్రామం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో కాలనీలో పర్యటించి ప్రజలు పడుతున్న ఇబ్బందు లను ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు వెంటనే స్పందించకపోతే తెలుగుదేశం పార్టీ పరంగా ఆందోళన చేస్తామని హెచ్చ రించారు కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు కుక్కల మల్లిఖార్జున రావు ప్రధా నకార్యదర్శి బోయపాటి రామ్ మోహన్ రావు, క్రోసూరి పూర్ణచంద్రరావు, దర్శి భాస్కరరావు, గొల్లపల్లి చిట్టిబాబు,యడ్లవలి మధు, మేడిద పోతురాజు, బండ్లమూడి లాజర్, తదితరులు పాల్గొన్నారు. తుఫాను వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవాలి రైతు సంఘం సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు పెదకాకాని మండలంలో తుఫాను కారణంగా మండలంలో నేలకొరిగిన వరి మరియు మిర్చి పం టలను బుధవారం రైతు సంఘం సిపిఎం నాయ కులు వివిధ గ్రామాలలో పర్యటించి పరిశీలించ డం జరిగింది ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై నేతాజీ మాట్లాడుతూ మిర్చి మినుము వరి మొత్తం నేలమట్టం అయిందని వర్షం నీరుకు మొత్తం మునిగిపోయిందని అలాగే మిరప పొలాలు నీరు పొలాల్లో నిలవడం వలన కూడా ఉరకెత్తి పోయాయని వెంటనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పంట నష్టాన్ని అంచనా వేసి రైతులకు ఇప్పటివరకు అయిన ఖర్చులను వెంటనే నష్టపరి హారం ఇవ్వాలని మిర్చిఒక ఎకరాకు పెట్టుబడి బం గారం బ్యాంకుల్లో పెట్టి విత్తనాలు పురుగు మం దులు బలం మందులు పెట్టుబడి 1,50,000 వరకు ఖర్చు అయిందని వరి పంటకు 25 వేల రూపాయలు పెట్టుబడి అయిందని పంట చేతికి వచ్చే సమయంలో మిచాంగ్ తుఫాను వల్ల మిర్చి పంట నీరు నిలవడం వల్ల మొత్తం ఉరక ఎత్తిందని వరి మొత్తం నేలమట్టం అవ్వడం వలన రైతులు ఆందోళన చెందుతున్నారని రైతులు కౌలు రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు ఈ కార్యక్రమం లో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఈమని అప్పారావు కౌలు రైతు సంఘం నాయకులు సంకురి నిలాంబరం సిపిఎం మండల కార్యదర్శి నన్నపనేని శివాజీ యన్ వెంకటేశ్వరావు బి సాంబయ్య ముసలయ్య రైతులు పాల్గొన్నారు.

# తుఫాను కారణంగా నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకుంటుంది.. కత్తెర



తాడికొండ మేజర్ న్యూస్: తుఫాను కారణంగా నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకుం టుందని రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దని తాడికొండ నియోజకవర్గ సమ న్వయకర్త డాక్టర్ కత్తెర సురేష్ కుమార్ రైతులకు భరోసా ఇచ్చారు తాడికొండ నియోజక వర్గంలోని పలు ప్రాంతాల్లో నీటి మునిగిన పంట పొలాలను ఆయన బుధవారం పరిశీలిం చారు మేడికొండూ రు మండలం వరగాని గ్రామంలో నీటి ముని గిన వరి పొలాలను పరిశీలిం చారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నష్టపోయిన ప్రతి రైతును ఆదుకుంటారని చెప్పా రని తెలిపారు ఆరుగాలాలు పండించిన రైతు అకాల తుఫాను వలన నష్టపోవటం తనను కలచి వేసిందని చెప్పారు పొలాల్లో నాలుగున్నర నుండి ఐదు అడుగుల వరకు నీరు చేరి సముద్రాన్ని తలపిస్తుందన్నారు ప్రతి రైతును పూర్తిస్థాయిలో ఆదుకుంటామన్నారు ప్రభుత్వ అధికారులు పంట నష్టం ఎంత మేర జరిగిందో అంచనా వేసి నివేదికను ప్రభుత్వానికి పంపుతారని వారికి న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు కత్తెర సురేష్ కుమార్ తో పాటు వ్యవసాయ అధికారులు తహసిల్దార్లు ఎండిఓ లు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పెదకాకానిలో టిడిపి ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



పెదకాకాని మేజర్ న్యూస్ : ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత, భార తరత్న డా: బి. ఆర్. అంబేద్కర్ 67వ వర్ధంతి వేడుకలు పెదకాకాని టిడిపి ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా పెదకాకాని మండలం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం నాయకులు అం బేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనం తరం పెదకాకాని సెంటర్ లో వున్న అంబేద్కర్ విగ్రహానికి, పాతూరు మంచి నీళ్ల ట్యాంక్ దగ్గర వున్న అంబేద్కర్ విగ్రహానికి పూలు మాలలు వేసి ఘనంగా నివాళులు నివాళులర్పించారు .ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు సుశీల్రావు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎనలేని కృషి చేశారని రాజ్యాంగంలో అన్ని వర్గాల వారికి సముచిత స్థానం కల్పించి వారి అభ్యున్నతికి తోడ్పడ్డారని అన్నారు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వలివేటి మురళీకృష్ణ మాటా డుతూ తన మేధాశక్తితో ప్రపంచ మేధావులను సైతం నివ్వరపరిచే విధంగా భారత రాజ్యాంగాన్ని రచించిన అంబేద్కర్ మేధాసంపత్తిని ప్రతి ఒక్కరు కొని యాడాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో లాజర్ కూచిపూడి రాజేష్ బోయపాటి రామ్మోహన్ కోసూరు పూర్ణచంద్రరావు సంకూరు యోహాన్ ఆలపాటి సత్యనారాయణ రాము మండలంలోని, జిల్లా, నియోజకవర్గం, మం డలం, గ్రామం నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ అనుబంధం కమిటీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# నీట మునిగిన పంట పొలాలను పరిశీలించిన ఎమ్మెల్యే కిలారి



పొన్నూరు మేజర్ న్యూస్ : పొన్నూరు పరిధిలోని మండల పచ్చలతాడిపర్రు, వెల్లలూరు గ్రామంలో తుఫాన్ కారణంగా దెబ్బతిన్న పంట పొలాలను రెవెన్యూ వ్యవసాయ ఇరిగేషన్ అధికారులతో కలిసి స్థానిక శాసనసభ్యులు కిలారి వెంకట రోశయ్య బుధవారం పరిశీలించడం జరిగింది . తుఫాన్ కారణంగా దెబ్బతిన్న పంట పొలాలను, తడిచిన దాన్యరాసులను రెవెన్యూ, వ్యవసాయ, ఇరిగేషన్ అధికారులతో కలిసి పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని ఆదే శాలు జారీ చేయటం జరిగింది.

# నిరుద్యోగుల ఆశలపై నిప్పులు పోశారు...!

తుళ్లూరు మేజర్ న్యూస్ : నాలుగున్నరేళ్ళుగా రాష్ట్రంలోని వేలాది మంది నిరుద్యోగుల ఆశలపై వైకాపా ప్రభుత్వం నిప్పులు పోసిందని , రాష్ట్రంలో ప్రతి వంద మందిలో నలుగురు నిరుద్యోగుల ప్రాణాలు పోయాయని అమరావతి బహుజన ఐకాస అధ్యక్షులు పోతుల బాలకోటయ్య ఆరోపించారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ జాతీయ నేర గణాంకాల సంస్థ తాజా నివేదిక ప్రకారం నాలుగేళ్ళలో దాదాపు 1345 మంది మృతి చెందారని, 2022లో 8,908 మంది బలవన్మరణాలకు పాల్పడితే, అందులో 364 మంది నిరుద్యోగులేనని, వీరిలో పురుషులు 326 మంది, మహిళల 38 మంది మృతి చెందారని చెప్పారు. ఏటా జనవరిలో జాబ్ క్యాలెండర్ ఇస్తామని ప్రకటించి, నిరుద్యోగుల ఆశలపై నీళ్ళు చల్లారని, ఐదేళ్ళ పాలన పూర్తి కావస్తున్నా, డీఎస్సీ కానీ , గ్రూప్ 1, గ్రూప్ 2 పోస్ట్ లు భర్తీ కానీ, ఆఖరికి పోలీస్ కానిస్టేబుళ్ళ పోస్ట్ లు కూడా ఇవ్వలేక పోయారన్నారు. ఇసుకను దూరం చేసి భవన నిర్మాణ కార్మికుల ఉపాధి అవకాశాలను, పరిశ్రమలను వెళ్ళ గొట్టి ప్రైవేట్ రంగ ఉద్యోగ, ఉపాధి అవకాశాలను చిదిమేశారన్నారు. ఫలితంగా అన్నపూర్ణ వంటి రాష్ట్రాన్ని బీహార్, పశ్చిమ బెంగాల్ సరసన నిలబెట్టారన్నారు. ఇప్పటికే వేలాదిమంది నిరుద్యోగులు రాష్ట్రం విడిచి హైదరాబాద్, చెన్నై, బెంగళూరు తరలి పోయారని, కూలీలు పొట్టతిప్పల కోసం పాలమూరు లేబర్ లా వలసలు పోతూ, రోడ్డు ప్రమాదాల్లో చనిపోతున్నారని బాలకోటయ్య ఆవేదన వ్యక్తం చేశారు.

# వరద బాధితులకు మంత్రి అంబటి భరోసా



సత్తెనపల్లి రూరల్, మేజర్‌న్యూస్: ముప్పాళ్ళ మండలం లోని గోళ్లపాడుగ్రామంలోని వరద ముంపునకు గురైన ఎస్సీకాలనీ ప్రాంతాన్ని రాష్ట్ర జలవనరుల శాఖామంత్రి అంబటి రాంబాబు బుధవారం స్వయంగా పరిశీలించారు. రైతు భరోసా కేంద్రంలో ఏర్పాటుచేసిన పునావాస కేంద్రంలో బాధితులను పలకరించారు. వారిని పరామర్శించి ప్రభుత్వం నుంచి ఏర్పాటు చేసిన సౌకర్యాల గురించి ఆరా తీశారు. 15 పూరిగుడిసెలు వరద ముంపులో చిక్కుకున్నాయి. పరిశీలించిన మంత్రి వీరికి తక్షణ సహాయానికి, నష్టపరిహారం పంపిణీకి నివేదిక తయారు చేసి ఇవ్వాలని అధికారులను ఆయన ఆదేశించారు. మంత్రి అంబటితోపాటు ఆర్డీవో రాజకుమారి, మండల నాయకులు ఎం జె ఆర్ లింగారెడ్డి, రెండెద్దుల వెంకటేశ్వర రెడ్డి, తహసిల్దార్ భవాని శంకర్, స్థానిక సర్పంచ్ గోపు అప్పమ్మ, నాయకులు శాఖల అధికారులు సిబ్బంది ఉన్నారు.

## రైతులకు అండగా నిలవండి:టీడీపీ



నరసరావుపేట మేజర్‌న్యూస్: రెక్కలు ముక్కలు చేసుకుని రైతు పండించిన పంట మొత్తం నీట మునిగిపోవడం అత్యంత బాధాకరమని నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ చదలవాడ అరవిందబాబు ఆవేదనవ్యక్తం చేశారు. రొంపిచర్ల మండలంలో నీట మునిగిన పంటచేలను పరిశీలించారు.రోడ్ల పైౖ,కళ్లాల్లో ఉంచిన ధాన్యం వర్షంలో కొట్టుకుపోయిందని పేర్కొన్నారు. కోతదశలో ఉన్న వందలాది ఎకరాల పంట నీట మునిగిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఉద్యానవన పంటలన్నీ నేలకొరిగి రైతుల కష్టం నీట్లో కలిసిపోయిందన్నారు.

ప్రభుత్వం తక్షణమే నష్టం అంచనా వేసి పరిహారం ప్రకటించాలని కోరారు.తడిచిన పంట ఆరబెట్టుకునేందుకు ప్రభుత్వం ఏర్పాట్లుచెయ్యాలన్నారు. తేమతో సంబంధం లేకుండా ప్రతి గింజనూ కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.రంగు మారిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేసి రైతులకు అండగా నిలవాలని కోరారు.

## కుల గణనపై అవగాహన సదస్సు



నరసరావుపేట మేజర్‌న్యూస్: మండల పరిషత్ నరసరావుపేట కార్యాలయంలో బుదవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టి చేపట్టిన కుల గణన సర్వే పై గ్రామ పంచాయతీ పరిధిలోని గ్రామ సర్పంచులకు ఎంపీటీసీ సభ్యులకు మరియు గ్రామాలలోని కుల సంఘాల నాయకులకు ప్రజా సంఘాల నాయకులకు అవగాహన కల్పించడం కొరకు మండల పరిషత్ విస్తరణ అధికారి (ఇంచార్జ్) కెవి శివప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా గ్రామస్థాయిలో సర్వే జరుగు విధానమును అవలంబించిన నిబంధనలను షేక్ మస్తాన్‌వలి ఎస్ రామ సీత అవగాహన కల్పించారు. గ్రామస్థాయిలో జరగవలసిన కులగణన సర్వే సిబ్బందికి అందరూ సహకరించి సర్వే ని పూర్తి చేయించవలసినదిగా విస్తరణ అధికారి కెవిఎస్ శివప్రసాద్ కోరియున్నారు.

ఈ కార్యక్రమంలో సర్పంచులు సత్యనారాయణ రెడ్డి అడపాల ప్రసాదు జరిగిపోతు మేరీ రత్నం పప్పుల కోటేశ్వరరావు జై భీమ్ అధ్యక్షులు ఇతర బీసీ సంఘాల నాయకులు కూడా ఈ కార్యక్రమంలో హాజరై ఉన్నారు.

## తుపాను బాధితులకు అండగా ఉంటాం: ఎమ్మెల్యే



పెదకూరపాడు మేజర్‌న్యూస్: మిచౌంగ్ తుపాను ప్రభావంతో నష్టపోయిన ప్రతి కుటుంబానికి తమ ప్రభుత్వం అండగా ఉంటుందని పెదకూరపాడు శాసన సభ్యులు నంబూరు శంకరరావు అన్నారు. మిచౌంగ్ తుపాను ప్రభావంతో అమరావతి పల్లోటి కాలేజ్‌లో ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు. బాధితులను పరామర్శించి వారి ఇబ్బందులు తెలుసుకున్నారు. ఆహారం, నీళ్లు, ఇతర సౌకర్యాలు సక్రమంగా అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. పునరావాస కేంద్రాల్లో ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. అంటువ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని, అవసరమైన వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని ఆదేశించారు. పునరావాస కేంద్రాల్లో బాధితులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు. మిచౌంగ్ తుఫానును తమ ప్రభుత్వం సమర్థవంతంగా ఎదుర్కొంటున్నదన్నారు. తుపాను ప్రభావిత 8జిల్లాల్లో పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. భోజనం, తాగునీరు, వసతి సౌకర్యాలతో పాటు 110 కుటుంబాల వారికి శిబిరాల ద్వారా సేవలు అందిస్తున్నామన్నారు. వరద తగ్గగానే బాధితులను ఇళ్లకు పంపించడంతోపాటు విద్యుత్ సరఫరా పునరుద్ధరణ చర్యలు కూడా తీసుకుంటున్నట్టు తెలిపారు. నియోజకవర్గంలో వాగులు, వంకలు ఇంకా పొంగుతూనే ఉన్నాయని ప్రజలు మరో 24 గంటలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## రాజకీపార్టీ ప్రతినిధులతో ఎన్నికల అధికారి సమావేశం

చిలకలూరిపేట, మేజర్‌న్యూస్: పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయంలో బుధవారం నియోజకవర్గ పరిధిలోగల గుర్తింపు పొందిన పొలిటికల్ పార్టీ ప్రతినిధుల సమావేశం జరిగింది. ఓటరు నమోదు అధికారి జి. వసంత బాబు పాల్గొని మాట్లాడారు. ఈనెల 9వ తారీకు వరకు మాత్రమే నూతన ఓటర్లు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశము వుందన్నారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్లు చిలకలూరిపేట, యడ్లపాడు, నాదెండ్ల తాహశీల్దారు, మున్సిపల్ కమిషనర్ హాజరయ్యారు. అలాగే రాజకీయపార్టీల ప్రతినిధులు తెలుగుదేశంపార్టీ తరపున మురకొండ మల్లికార్జునరావు, వైసి.పి తరపున విడదల శేషగిరిబాబు, ఇండియన్ నేషనల్‌కాంగ్రెస్‌పార్టీ తరపున ఎం.రాధాకృష్ణ సి.పి.యం తరపున పేరుబోయిన వెంకటేశ్వర్లు జనసేన తరపున షేక్.సుభాని బిఎస్‌పి తరపున యన్. కోటేశ్వరరావు, బిఎల్‌పి పార్టీ తరపున ముకిరీ కోటేశ్వరరావు. బిజెపి తరపున ఏ. లక్ష్మణ్, నవతరం పార్టీ తరపున షేక్ షమ్మీ, వి.సి.కె. పార్టీ తరపున వి.ముత్తయ్య పాల్గొన్నారు.



## లోతట్టు ప్రాంతాల ప్రజలకు "దేశం" బాసట

సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్ న్యూస్: గడచిన రెండురోజులనుంచి మిచౌన్గ్ తుఫాన్ ప్రభావంతో సత్తెనపల్లి పట్టణంలో లోతట్టు ప్రాంతాలైన నాగన్న కుంట, యానాదికాలని, నరసరావుపేట మసీదు దగ్గర పూరి గుడిసెలోని ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆహారం వండుకోలేని కుటుంబాలకు తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యదర్శి చౌట శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఆహారం పంపిణీ చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, మాజీ వైస్ -చెర్మన్ ఆతుకూరి నాగేశ్వరరావు, జవ్వాజి రామ్మోహనరావు, పట్టణపార్టీ ప్రధానకార్యదర్శి జానుబాబు, నోముల రమణ, జింకా లోకేశ్వరరావు, మారెళ్ల స్వామి, దేవతి శివప్రసాద్, ఆదం, సుభాని, కొత్త నారాయణ, నాగరాజు, స్థానిక పార్టీ నాయకులు పాల్గొని ఆహారం పంపిణీచేశారు.

## దెబ్బతిన్న పైర్లుని పరిశీలిస్తున్న అధికారులు



ఈపూరు మేజర్‌న్యూస్: మిచౌంగ్ తుఫాన్ దాటికి దెబ్బతిన్న పంట పొలాలను తహసిల్దార్ ఏవి సుధాకర్, మండల వ్యవసాయ అధికారి ఆర్ రామారావు బుధవారం పరిశీలించారు. మండలంలోని కొచ్చర్ల, అగ్నిగుండాల, ఊడిచర్ల, ఎర్రబాలెం, ఈపూరు, వనికుంట గ్రామాల్లోని పొలాల్లో తిరిగి నీటిలో మునిగివునా,దెబ్బతిన్న వరి,మిర్చి,పొగాకు, మినుము, శనగ, మొక్కజొన్న పంటలనువారు పరిశీలించారు.ఆయా గ్రామాలలో రైతులతో మాట్లాడి పంట నష్టం గురించి అడిగి తెలుసుకున్నారు.

## కాబోయే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే



పిడుగురాళ్ల టౌన్, మేజర్ న్యూస్: మిత్రుడు, శ్రేయోభిలాషి రేవంత్‌రెడ్డి తెలంగాణా రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చెయ్యబోయే సందర్భంలో శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని గురజాల తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. ఈ మేరకు ఒక ప్రకటనలో ఆయన తెలిపారు.

## అంబేద్కర్‌కు ఘన నివాళి



దాచేపల్లి మేజర్‌న్యూస్: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. సమాజం లోని అంటరానితనంపై పోరాడిన పోరాడిన వ్యక్తి అంబేద్కర్ అన్నారు. బడుగు బలహీన వర్గాలకు రిజర్వేషన్లు కల్పించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. అన్ని వర్గాలను సమదృష్టితో చూసిన అంబేద్కర్ ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమన్నారు. ఈ సందర్భంగా వైసీపీ నేతలు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మున్సిపల్ చైర్మన్ కొప్పుల సుబ్బమ్మ సాంబయ్య, జడ్పిటిసి మూలగుండ్ల కృష్ణకుమారి ప్రకాశ్ రెడ్డి, జిల్లా వైసిపి ఉపాధ్యక్షుడు జాకీర్ హుస్సేన్, మండల కన్వీనర్ కోట కృష్ణ,పట్టణ అధ్యక్షుడు టమాటా సుభాని, పట్టణ మైనారిటీ అధ్యక్షుడు షేక్ సైదా, తదితరులు పాల్గొన్నారు.

**టిడిపి ఆధ్వర్యంలో..**

బడుగుల అభ్యున్నతే లక్ష్యంగా పాటుపడిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని తెలుగుదేశం పార్టీ నేతలు వ్యాఖ్యానించారు. బుధవారం



అంబేద్కర్ వర్ధంతి పురస్కరించుకొని దాచేపల్లిలో ఆయన విగ్రహానికి పూలమాల వేశారు. పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అన్ని వర్గాల అభివృద్ధి కోసం రాజ్యాంగంలో హక్కు కల్పించిన మేధావి అంబేద్కర్ అని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి జాతీయ క్రమశిక్షణ కమిటీ సభ్యులు గుంటుపల్లి నాగేశ్వరరావు, టిడిపి రాష్ట్ర బీసీ సెల్ రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శి కర్నాటి వరలక్ష్మి, ఉపాధ్యక్షులు బాలయ్య, మండల కన్వీనర్ చంద్రశేఖర్, పార్టీ నాయకులు రుద్రాల అచ్చారావు, నర్రా వెంకటేశ్వర్లు, బీసీ నాయకులు శ్రీనివాసరావు, పగడాల భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.



# ముంపునకు గురైన పంటలను పరిశీలించిన టిడిపి నేతలు



తాడేపల్లి మేజర్ న్యూస్ : ముంపుకు గురైన పంట పొలాలను టీడీపీ తాడేపల్లి మండల అధ్యక్షులు అమరా సుబ్బారావు,టీడీపీ నాయకులు బుధవారం పరిశీలించారు. మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలోని కుంచనపల్లి,ప్రాతూరు, గుండిమెడ, చిర్రావూరు లో ముంపుకు గురైన పంట పొలాలను బుధవారం టీడీపీ తాడేపల్లి మండల అధ్యక్షులు అమరా సుబ్బారావు, టీడీపీ నాయకులు పర్యటించారు. మూడు రోజులుగా కురిసిన వర్షాలు వల్ల నష్టపోయిన పంట పొలాలను టీడీపీ నాయకులు పరిశీలించారు. ముందుగా తుఫాను వర్షం దాటికి కుంచనపల్లి, ప్రాతూరులో దెబ్బ తిన్న బంతి తోట,అరటితోటని ఆకు కూర లు, పూల తోటలను పరిశీలించారు. అలాగే గుండిమెడ, చిర్రావూరులో వరి కళ్ళాల్లో తడిచిన ధాన్యాన్ని స్వయంగా పొలంలో దిగి పరిశీలించారు. ఈ సందర్భంగా అమరా సుబ్బారావు మాట్లాడుతూ ప్రభుత్వం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి,రైతుల వద్ద ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. మిచోంగ్ తుఫాను ప్రభావంతో ఎడతెరిపి లేని వర్షాలు కురుస్తుండ దంతో ధాన్యం పండించిన రైతులు ఆందోళనలో ఉన్నారని రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ముందుగా టార్ఫాలింగ్ పట్టాలను గన్ని బ్యాగులను సరఫరా చేసి ఉంటే పంట నష్టం జరిగి ఉండేది కాదని అన్నారు. ధాన్యం పండించే రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. అలాగే మినుము, పెసర వంటి పంటలు, పూల తోటలు,ఆకుకూరల మడులలో వర్షపు నీరు చేరడం వలన పంటలు దెబ్బ తినే పరిస్థితిఏర్పడిందన్నారు. ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి, రైతుల వద్ద తడిచి, రంగు మారిన ధాన్యాన్ని కొనుగోలు చేసి, రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పంట నష్టపోయిన రైతులకు 20వేల రూపాయల నష్టపరిహారాన్ని ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోరాష్ట్ర ఎస్సి సెల్ ఉపాధ్యక్షులు దొప్పలపూడి జ్యోతిబాసు, టీడీపీ ప్రాతూరు గ్రామ పార్టీ అధ్యక్షులు అరవపల్లి శ్రీనివాస్, చిర్రావూరు గ్రామ పార్టీ అధ్యక్షులు వీరిశెట్టి శ్రీనివాసరావు, కొలనుకొండ గ్రామ పార్టీ అధ్యక్షులు కంచర్ల రంగారావు, తాడేపల్లి మండల తెలుగు మహిళా అధ్యక్షులు బొర్రా కృష్ణ వందన, మంగళగిరి నియోజకవర్గ తెలుగు రైతు కార్యదర్శి కొలంటి మహేశ్వరరావు,రైతు కార్యదర్శి నూతక్కి నాగేశ్వరావు, భూక్య, భూపతిరావు, ప్రాతూరు దెబ్బయ్య, కావూరి రాకేష్, ప్రాతూరు రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# పంట పొలాలను పరిశీలించిన జిల్లా పరిపాలన అధికారి ఎం .వేణుగోపాల్ రెడ్డి



దుగ్గిరాల, మేజర్ న్యూస్ : దుగ్గిరాల మండలంలో మిచాంగ్ తుఫాన్ ప్రభావం వలన గత రెండు రోజులుగా కురిసిన వర్షాలకు నష్టపోయిన పంట పొలాలను, నీటి మునిగిన వరి పైరును బుధవారం జిల్లా పరిపాలనాధికారి ఎం. వేణుగోపాల్ రెడ్డి పరిశీలించారు. మండలంలోని ఈమని పొలా. లను పరిశీలించి రైతులను వివరా లు అడిగి తెలుసుకున్నారు .మండలంలో అరటి, మినుము, వరి పంటలను జిల్లా అధికారులతో కలిసి. పరిశీలించి తడిసిపోయిన పంట పొలాలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ ఎం వేణుగోపాల రెడ్డి, తెనాలి సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ, జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు, ఉద్యమ శాఖ అధికారి రవీంద్రబాబు, దుగ్గిరాల మండల వ్యవసాయ అధికారి పి .శిరీష తదితరులు పాల్గొనగా పరిపాలన అధికారి ఎం .వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ మండలంలో గత రెండు రోజుల నుంచి మిచాం గ్ తుఫాను కారణంగా జిల్లా వ్యాప్తంగా వర్షాలు పడ్డాయి అన్నారు. దుగ్గిరాల, తెనాలి, మంగళగిరి, పొన్నూరు ,ప్రత్తిపాడు నియోజక.వర్గాలలో అధికంగా వర్షపాతం. నమోదయిందన్నారు. వర్షాలు అధికంగా కురవడంతో వరి, మినుము, అరటి నీటమునిగాయని అన్నారు. దీనికి సంబంధించి స్థానిక రైతులతో మాట్లాడి నీరు పోయే విధంగా చూడాలని అధికారులను ఆదేశించడం జరిగిందని కలెక్టర్ అన్నారు అధికారులతో పాటు తాను కూడా స్వయంగా ఉన్నతాధికారులతో కలిసి నష్టపోయిన పంటపొలా ల ను. నీట మునిగిన వరిపైరును పరిశీలించడం జరుగుతుందన్నారు .ఈ తుఫాను వలన రైతు, కౌలు రైతులకు ఇబ్బంది కరపరిస్థితులు ఏర్పడ్డాయని అన్నారు. ఈ విషయంపై రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కలెక్టర్లతో సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. జరిగిన నష్టాన్ని అంచనా వేసి నివేదించడం జరుగు తుందన్నారు. మరో రెండు రోజుల్లో గ్రామాల్లో పర్యటించి పంట నష్టం పై సర్వే జరిపి నివేదిక పంపించడం జరుగుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో తెనాలి సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎన్ .వెంకటేశ్వర్లు, ఉద్యమ శాఖ అధికారి రవీంద్రబాబు, ఏడిఏ ఉషారాణి, ఎమ్మార్వో కే .మల్లేశ్వరి ,మండల వ్యవసాయ అధికారి పి. శిరీష దుగ్గిరాల. యార్డు చైర్మన్ ఎస్ కే బాజీ, రైతులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నీట మునిగిన పంట పొలాలను పరిశీలించిన తెలుగుదేశం పార్టీ నాయకులు



దుగ్గిరాల మేజర్ న్యూస్ : దుగ్గిరాల మండల పరిధిలో గత రెండు రోజులుగా కురుస్తున్న తుఫాన్ తాకిడికి నీట మునిగిన పంట పొలాలను బుధవారం తెలుగుదేశం నాయకుల బృందం పరిశీలించారు. మండలంలోని పెనుమూ లి కంఠంరాజు కొండూరు మంచికలపూడి, పెద. కొండూరు గ్రామాల్లో నేలకొరిగిన వరి పంటలను పరిశీలించి రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకి దేవి గుంటూరు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాస రావు, రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి గూడూరు వెంకటరావు ,మండల పార్టీ అధ్యక్షురా లు కేసంనేని శ్రీ అనిత ,పార్టీ సీనియర్ నాయకులు వెనిగళ్ళ శ్రీకృష్ణ ప్రసాద్ ,నందిపాటి జోగారావు శివయ్య, పోసాని అప్పారావు కే.సంనేని వాసు బాబు తదితరులు మాట్లాడుతూ ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులు వద్ద ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. తుఫాను ప్రభావంతో ఎడతెరిపి లేని వర్షాలు పడటం వల్ల రైతులు ఆందోళనలో ఉన్నారని అన్నారు. దాన్యం పండిం చిన రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. అధికారులు వెంటనే స్పందించి రైతులు వద్ద తడిచి న రంగు మారిన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .పంట నష్టపోయిన రైతులకు 20 వేల రూపాయల నష్టపరిహారాన్ని తక్షణమే అందించాలని కోరారు. ఈ పర్యటనలో పలువురు రైతులు తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



దుగ్గిరాల మేజర్ న్యూస్ : రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి వేడుకలను దుగ్గిరాల లో తెలుగుదేశం పార్టీ నాయకులు బుధవారం ఘనంగా నిర్వహించారు .పోలీస్ స్టేషన్ సమీపంలో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ,బాబు జగ్జీవన్ రావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బంగ్లా వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ముందుగా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. తదనంతరం మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతికై కృషి చేశారన్నారు. అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు వెలకట్టలేవని, తాడిత,పీడిత అణగారిన వర్గాల ప్రతినిధిగా అంబేద్కర్ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షురాలు కేసంనేని శ్రీ అనిత ,గూడూరు వెంకటరావు పార్టీ సీనియర్ నాయకులు వెనిగళ్ళ శ్రీకృష్ణ ప్రసాద్, కాకా బాబు , వాసు ,చిరంజీవి ,చంటి ,జనార్ధన్ ,ఎన్ .రవి ,ఆనంద్.., పార్టీ. కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .

# రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి : కళ్లం రాజశేఖరరెడ్డి



మంగళగిరి, మేజర్ న్యూస్: మీచాంగ్ తుఫాన్ వలన పంట నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని తెలుగు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కళ్లం రాజశేఖరరెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం మంగళగిరి మండలం కాజా గ్రామంలో తుఫాన్ వలన నష్టపోయిన పంటపోలాలను ఆయన టిడిపి, జనసేన నాయకులు, రైతులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా రాజశేఖరరెడ్డి మాట్లాడుతూ మీ చాంగ్ తుఫాన్ సుమారుగా కాజా గ్రామంలో మూడు వేల ఎకరాల వరి పంట నష్టం జరిగిందన్నారు. ఒక్కొక్క ఎకరానికి 30 వేల నుంచి 35 వేల వరకు పెట్టుబడి అయిందని, రైతులకు నష్టసపరిహారం అందించి ఆదుకోవాలన్నారు. ఒక్కొక్క రైతుకు సబ్సిడీపై తార్బల్ పట్టాలు ఇవ్వాలని, కళ్ళల్లోనే కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని అన్నారు. వరి తేమతో నిమిత్తం లేకుండా కొనాలని ఒక్కొక్క బస్తా రెండు వేల రూపాయలు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి గాదే పిచ్చి రెడ్డి కాజా గ్రామ జనసేన పార్టీ అధ్యక్షులు అప్పికట్ల వెంకటరత్నం నాయుడు, మండల జనసేన సెక్రెటరీ శివ బాబు, అప్పికట్ల నాగేశ్వరావు, కాజా గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లపోతుల శ్రీనివాస రావు, గ్రామ ప్రధాన కార్యదర్శి నంబూరు రవి మండల పార్టీ కార్యదర్శి చింకా కోటేశ్వరావు దొడ్డక గంగరాజు ఆర్ల శ్రీనివాసరావు మండల రైతు కార్యదర్శి ఆర్ల నాగేశ్వరావు పులగం పెద్ద రామి రెడ్డి పాలేటి వాసు కుక్క మల్ల దానియేలు దానబోయిన వరదయ్య గారు చిరుబోయిన పోల్ రాజు ఎల్లావుల వల్లి రాజు తాడిపోయిన పెద్ద నాగేశ్వ రావు భీమవరపు రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హెూంగార్డుల వ్యవస్థాపక దినోత్సవం



గుంటూరు క్రైం, మేజర్ న్యూస్: జిల్లా పోలీసు కార్యాలయం కాన్ఫరెన్స్ హాలులో ఘనంగా 61వ హెూంగార్డుల వ్యవస్థాపక దినోత్సవంను బుధవారం నిర్వహించారు. జిల్లా లో శాంతి భద్రతల పరిరక్షణ, నేరనియంత్రణ, ఇతర ముఖ్య పోలీసు పాత్రల నిర్వహణలో హెూంగార్డు సహకారం ప్రశంసనీయం అని గుంటూరు జిల్లా ఎస్పీ ఆరిఫ్ హఫీజ్ తెలిపారు. అదే విధంగా గుంటూరు జిల్లాలో హెూంగార్డుల సంక్షేమం కొరకు పలు పథకాలు అమలు పరుస్తున్నామని అన్నారు. జిల్లా లో పని చేస్తున్న ప్రతి హెూం గార్డు నీతి, నిజాయితీ, అంకితభావంతో పనిచేస్తూ హెూంగార్డ్ వ్యవస్థకు మరియు పోలీస్ శాఖకు ఇంకా మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ 1963లో హెూంగార్డ్ వ్యవస్థ ఆవిర్భవించిదని, హెూంగార్డుల సేవలు, ప్రాధాన్యతను గుర్తు చేసుకుంటూ ప్రతి ఏటా డిసెంబరు 6న హెూంగార్డు రైజింగ్ డే నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ముఖ్యంగా గుంటూరు జిల్లాలో పని చేస్తున్న హెూంగార్డ్లు పోలీసు శాఖలో అంతర్భాగమని, శాంతిభద్రతల పరిరక్షణలో, బందోబస్తు, నేర నియంత్రణ, టెక్నికల్ విభాగాలలో, ట్రాఫిక్ నియంత్రణ, విపత్తుల నిర్వహణలో పోలీసులతో సమానంగా హెూంగార్డులు చేస్తున్న సేవలు అందిస్తున్నారని కొనియాడారు. సమాజసేవలో పోలీసులతోపాటు హెూంగార్డులు నీతి, నిజాయితీ, అంకితభావంతో అహర్నిశలు పనిచేస్తున్నారని, ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో మెరుగ్గా పనిచేస్తూ హెూంగార్డ్ వ్యవస్థకు మరియు పోలీస్ శాఖకు ఇంకా మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు. గుంటూరు జిల్లా క్రైమ్ అదనపు ఎస్పీ శ్రీనివాసరావు, సెబ్మ అతనుపు ఎస్పి మహేష్ హెూం గార్డు రైజింగ్ డే సందర్భంగా జిల్లాలో పని చేస్తున్న వారికి అభినందనలు తెలియజేస్తూ పోలీసు డిపార్ట్మెంట్ సేవలు మరువలేనివి మరియు పోలీసు వారు చేస్తున్న ప్రతి డ్యూటీ విషయంలో పోలీసు వారికి హెూం గార్డు సేవలు ప్రశంసనీయం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుంటూరు ట్రాఫిక్ డిఎస్పీ బాల సుందర రావు, ఏఆర్ డిఎస్పీ చంద్ర శేఖర్ రావు, స్పెషల్ బ్రాంచ్ సి ఐ శ్రీనివాసరావు, స్పెషల్ ఆర్ఐలు థామస్ రెడ్డి, రమేష్ కృష్ణన్, రాఘవయ్య, రాజారావు, ఆర్ ఎస్సైలు, యస్ పి సి సి శ్రీనివాసరావు మరియు తదితరులు పాల్గొన్నారు.

## పంట పోలాలను పరిశీలించిన బిజెపి నేతలు



మంగళగిరి, మేజర్ న్యూస్: మంగళగిరి పెద్దవడ్లపూడి ప్రాంతాల్లో ముంపుకు గురైన దెబ్బతిన పంట పోలాలను గుంటూరు జిల్లా బిజెపి అధ్యక్షులు వనమా నరేంద్ర కుమార్ పంట పొలాలను బుధవారం పార్టీ నేతలతో కలిసి పరిశీలించారు. పంటపోలాలను పరిశీలించిన నరేంద్రకుమార్ రైతులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ అధికారులు ఎవరైనా మీ వద్దకు వచ్చారా అని ప్రశ్నించగా వారు ఇప్పటివరకు ఎవరు రాలేదని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుఫాను ప్రభావంతో రైతులు భారీగా నష్టపోయారని అన్నారు. వార్డు సచివాలయాలు ద్వారా ప్రతి విషయాన్ని తక్షణం తెలుసుకునే అధికార యంత్రాంగం ముఖ్యమంత్రి నివాసానికి కూత వేటు దూరంలో ఉన్నటువంటి ఈ పంట పొలాలను ఇక్కడ ఉన్న రైతులను ఇంత నష్టం గురించి ఎందుకు స్పందించలేదన్నారు. స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వం చర్యలు తీసుకోవటంలో విఫలం అయిందని నరేంద్ర కుమార్ అన్నారు. పంట నష్టపోయిన రైతులకు ఎకరాకి 15000 అందించాలని డిమాండ్ చేశారు. రైతులకు న్యాయం చేయాని పక్షంలో బిజెపి పార్టీ అండగా ఉండి పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు తొలిమిల్లి శ్రీనివాసరావు కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పాండురంగ విటల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుమార్ గౌడ్ రాష్ట్ర కార్యవర్గ ప్రత్యేక ఆహ్వానితులు జగ్గారపు శ్రీనివాసరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి చుండూరు ఉమామహేశ్వరరావు జిల్లా ఉపాధ్యక్షులు జవ్వాది అమ్మయ్య చౌదరి, జిల్లా కార్యవర్గ సభ్యులు వాసం శ్రీనివాసరావు మంగళగిరి పట్టణ అధ్యక్షులు ఆకురాతి నాగేంద్రం ఓబిసి మోర్చా అధ్యక్షులు మొండి వీరబాబు, పట్టణ ప్రధాన కార్యదర్శి కాంద్రు భాను కిషోర్ తదితర పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తుఫాను బాధితులకు భోజన సదుపాయాన్ని ఏర్పాటు చేసిన మొహమ్మద్ నసీర్



గుంటూరు, మేజర్ న్యూస్: తుఫాన్ ప్రభావం తో గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని జలదిగ్బంధంలో ఉన్న ప్రగతి నగర్ ప్రాంతం లో ప్రజలు కి సరైన సదుపాయాలు అధికారుల కలిపించకపోవడంతో భోజన సదుపాయాన్ని ఏర్పాటు చేసిన గుంటూరు తూర్పు నియోజకవర్గం ఇంచార్జ్ మొహమ్మద్ నసీర్, ఈ సందర్భంగా నసీర్ గారు మాట్లాడుతూ రెండు రోజులుగా ఆంధ్ర రాష్ట్రంలో తుఫాన్ కి విపరీతమైనటువంటి వర్షాలకి గుంటూరు తూర్పు నియోజకవర్గంలో లోతట్టు ప్రాంతాలుగా ఉన్నటువంటి ప్రగతినగర్ గాని అనేక ప్రాంతాల్లో మురికి నీరు రోడ్డు మీదకు, ఇళ్లల్లోకి నీరు చేరి ప్రజలకు విద్యుత్ సౌకర్యం లేక చిన్నచితిక ఇల్లు ఉన్నటువంటి ప్రజలు అనేక రకాలుగా అవస్థలు పడుతున్న పరిస్థితులు ఉన్నాయని, తెలుగుదేశం పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు ఈరోజు ఈ లోతట్టు ప్రాంతాలలో ఉన్న ప్రజలందరికీ భోజనం సదుపాయం మంచినీరు సదుపాయం అందించే ప్రయత్నం చేశామని ఇటువంటి పరిస్థితులు ఉన్న ప్రాంతాల్లో సహాయక చర్యలు భోజనం అందించే ప్రయత్నం చేస్తామని ముఖ్యంగా గుంటూరు నగరంలో ప్రచారాలకే పరిమితమైన నగరపాలక సంస్థ మరియు శాసనసభ్యుడు, ప్రభుత్వ యంత్రాంగం రెండు రోజులు ముందుగానే మీడియాల ముందుకు వచ్చి ఆదుకుంటావని గొప్పలుచెప్పుకొని ఈరోజు ఎక్కడ స్పందించని పరిస్థితులు ఏర్పడ్డాయని తెలుగుదేశం పార్టీ ప్రజలకు ఎప్పుడు ఏ ఆపద వచ్చినా వారిని ఆదుకోవడానికి ముందు అడుగు వేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు యల్లావుల అశోక్, బట్టా రాజా, రియాజ్, పఠాన్ జమీర్, ఉస్మాన్, హఫీజ్, హన్ను, బ్రమసాని శ్రీనివాస్ రావు, మల్లెంపూడి శ్రీనివాస్ రావు, గోళ్ల ప్రభాకర్, వెలచూరి కిరణ్, మహంకాళీ నరసింహా రావు తదితరులు పాల్గొన్నారు.

## తుఫాన్ బాధితులకు నారా లోకేష్ సహకారంతో భోజనం అందజేత



మంగళగిరి మేజర్ న్యూస్ : తుఫాను కారణంగా ఇబ్బందులు పడుతున్న మంగళగిరి పట్టణం రత్నాల చెరువులోని ఎస్టీ కాలనీ నివాసితులకు బుధవారం తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆర్థిక సహకారంతో మధ్యాహ్నం భోజనం అందజేశారు. మంగళగిరి పట్టణ అధ్యక్షులు దామర్ల రాజు ఆధ్వర్యంలో తుఫాన్ బాధితులకు భోజనం అందజేశారు. నీట మునిగిన ఇళ్లను, మగ్గాలను సందర్శించారు. తుఫాన్ బాధిత కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, మంగళగిరి పట్టణ అధ్యక్షులు దామర్ల రాజు మాట్లాడుతూ మిచౌంగ్ తుఫాన్ సహాయక చర్యల్లో జగన్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, రాష్ట్ర ప్రజల ఇబ్బందులు పట్టించుకునే నాధుడే లేదని తీవ్ర స్థాయిలో విమర్శించారు. బాధితులకు వసతి, భోజనం ఏర్పాటు చేయలేని ప్రభుత్వం ఎందుకన్నారు. కష్టాల్లో ఉన్న ప్రజలను పరామర్శించే తీరిక స్థానిక ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణారెడ్డికి లేదని ఎద్దేవా చేశారు. వర్షాలు పడినప్పుడల్లా 21, 22వ వార్డుల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్న ఎమ్మెల్యే పట్టించుకోవడం లేదన్నారు. ఎమ్మెల్యేకు ఫోటో షూట్లు తప్ప ప్రజా సమస్యలు పట్టడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక్క సారి రత్నాలచెరువులో పర్యటిస్తే ప్రజలు ఎంత ఇబ్బందిపడుతున్నారో తెలుస్తుందన్నారు. మంగళగిరి నియోజకవర్గంలో చిన్న చిన్న సమస్యలను కూడా ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణారెడ్డి పరిష్కరించలేక పోతున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య, రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి, మంగళగిరి మండల పార్టీ అధ్యక్షులు తోట పార్థసారథి, మంగళగిరి పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు కారంపూడి అంకమ్మరావు, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు పడవల మహేష్, రాష్ట్ర తెలుగుయువత కార్యనిర్వాహక కార్యదర్శి జవ్వాది కిరణ్ చంద్, తిరువీధుల బాపనయ్య, వంగర రమేష్, మునగపాటి వెంకటేశ్వరరావు, గంటా దుర్గాప్రసాద్, చిలకా వెంకటేశ్వరరావు, అందె వీరాస్వామి, హనుమోలు శ్రీమన్నారాయణ, కొల్లి శ్రీను, కనకరాజు, గోపి, గోలి మధు, జనసేన నాయకులు చింతా బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## పీడిత శక్తులపై విప్లవ చిహ్నం అంబేడ్కర్: నేరేళ్ళ సురేష్



గుంటూరు, మేజర్ న్యూస్: తన జీవిత పర్యంతం అణగారినవర్గాల అభ్యున్నతికై పరిశ్రమించిన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ ఆర్ అంబేడ్కర్ పీడిత శక్తులపై విప్లవ చిహ్నమని జనసేన పార్టీ నగర అధ్యక్షుడు నేరేళ్ళ సురేష్ అన్నారు. బుధవారం డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ 63 వ వర్ధంతి సందర్భం గా , 13 , 17 డివిజన్లలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘననివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నేరేళ్ళ సురేష్ మాట్లాడుతూ అంబేడ్కర్ దేశానికి చేసిన సేవలు వెలకట్టలేనివన్నారు. తాడిత, పీడిత, అణగారినవర్గాల ప్రతినిధిగా అంబేడ్కర్ చరిత్రలో నిలిచిపోయారన్నారు. స్వాతం త్ర్య ఫలాలు క్షేత్రస్థాయిలో ప్రజలకు అందేలా రాజ్యాంగాన్ని రూపొందించిన అంబేడ్కర్ కు యావత ప్రజానీకం ఎప్పుడూ ఋణపడ వుంటుం దని నేరేళ్ళ సురేష్ అన్నారు. కార్యక్రమం లో గుం టూరు నగర ప్రధాన కార్యదర్శులు ఎడ్ల నాగమ ల్లేశ్వరరావు, సూరిశెట్టి ఉపేంద్ర, గుంటూరు జిల్లా అధికార ప్రతినిధి ఆళ్ల హరి,8వ డివిజన్ అధ్యక్షులు జడ సురేష్,3వ డివిజన్ అధ్యక్షులు మాదా శేఖర్, 4వ డివిజన్ అధ్యక్షులు తోటపల్లి శాంతికుమార్, 17 వా డివిజన్ అధ్యక్షులు ఏడుకొండలు, 13వ డివిజన్ అధ్యక్షులు పసుపులేటి నరేష్, 56 డివిజన్ అధ్యక్షులు పులిగడ్డ నాగేశ్వరావు, మిద్దె నాగరాజు, పులిగడ్డ గోపి, %జీడీ% నాయుడు, కొలసాని శివ నాగేశ్వరరావు, మరియు నగర కమిటీ సభ్యులు డివిజన్ అధ్యక్షులు, డివిజన్ కమిటీ సభ్యులు, జనసైనికులు, వీర మహిళలు, తదితరులు, పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వరద బాధితులకు భోజనం అందచేత



మంగళగిరి, మేజర్ న్యూస్: మంగళగిరి రత్నాల చెరువులోని ఎస్టీ కాలనీ తుఫాన్ ప్రభావంతో ముంపుకు గురైన ప్రాంతంలో బీసీ సంక్షేమ సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు పారేపల్లి మహేష్ ఆధ్వర్యంలో బాధితులకు బుధవారం మధ్యాహ్నం భోజనం అందచేశారు ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ కాగితాల స్వాతి నియోజకవర్గ అధ్యక్షులు వుడతా శ్రీనివాసరావు జాయింట్ సెక్రటరీ తిరువీధుల కిరణ్ యువజన అధ్యక్షులు ఆలా శివాజీ టౌన్ అధ్యక్షులు సత్యనారాయణ చొప్పవరపు గోపి బొడ్డేటి రమేష్ అశ్విని గొడ్డెలగల జయలక్ష్మి రత్నాల చెరువు వాస్తవ్యులు దుర్గ తదితరులు పాల్గొన్నారు. అంబేద్కర్ కు ఘన నివాళ్లు బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమం బుధవారం నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళర్పించారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పారేపల్లి మహేష్, జిల్లా కోఆర్డినేటర్ కాగితాల స్వాతి గౌడ్ నియోజకవర్గ అధ్యక్షులు వుడతా శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ తిరువీధుల కిరణ్ మంద్రు సత్యనారాయణ గొడ్డెలగల జయలక్ష్మి, జంజనం ప్రసాద్ యిసునూరి నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## పంట పొలాలు పరిశీలించిన నేతలు, అధికారులు



గుంటూరు రూరల్, మేజర్ న్యూస్: గుంటూరు రూరల్ మండలం జొన్నలగడ్డ గ్రామములో మిచౌంగ్ తుఫాను వల్ల నష్టపోయిన పంట పొలాలను బుధవారం అధికార పార్టీ నేతలు, అధికారులు పరిశీలించారు. జొన్నలగడ్డ గ్రామములో వరి, మినుము, శనగ, ప్రత్తి మరియు మిరప పొలాలు పరిశీలించినారు. పంటలన్నీటిలో మునిగి ఉండటాన్ని గమనించారు. త్వరితగతిన పంట నష్టం వివరాలను నమోదు చేసి ఉన్నతాధికారులకు ఇవ్వాలని ఎంపీపీ ఇంటూరి పద్మావతి అంజిరెడ్డి కోరారు. ఈ కార్యక్రమములో ఎంపీడీవో ఆదినారాయణ, ఈవో పి ఆర్ డి శ్రీనివాస రావు, వ్యవసాయ అధికారి సుబ్రహ్మణ్యం, వైయస్సార్ పార్టీ సీనియర్ నాయకులు ఆళ్ళ రవిదేవరాజు, పంచాయితీ కార్యదర్శి నాగభూషణం, జొన్నలగడ్డ గ్రామ మాజీ ఉపసర్పంచ్ వంగా నవీన్ రెడ్డి, మరియు రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి



గుంటూరు రూరల్, మేజర్ న్యూస్: గుంటూరు నగరం బ్రాడీపేట లోని ప్రత్తిపాడు ఎమ్మెల్యే మేకతోటి సుచరిత కార్యాలయంలో బుధవారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం లాడ్జి సెంటర్లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. కార్యక్రమంలో విశాఖపట్నం పోర్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ మేకతోటి దయాసాగర్, జడ్పిటిసి సభ్యులు తుమ్మల సుబ్బారావు, ఆర్ అండ్ బి కార్పొరేషన్ డైరెక్టర్ పిల్లి మేరీ, తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి ఆర్ అంబేద్కర్‌కు ఘన నివాళి











విజయపురిసౌత్, మేజర్‌న్యూస్: భారత రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా విజయపురిసౌత్ గ్రామంలోని సెంటర్‌లో గల డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహానికి అంబేద్కర్ కమిటీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కోటేశ్వరరావు, ఆండ్రోస్, అందే యేసురత్నం, పురాణం శ్రీను,యస్.సి. సెల్ ఆర్గనైజేర్ కలుకురి.నాగేంద్రబాబు, యాకోబు, విరేశ్, చరణ్,దార్ల నరసింహారావు, రాజేష్, అందుగుల అశోక్ తదితరులు పాల్గొన్నారు. అలాగే విజయపురిసౌత్ ఎమ్మార్పీఎస్ నాయకులు ఊరే మార్క్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహాన్ని పూలమాలలతో సత్కరించారు ఈ కార్యక్రమంలో మాల ఐక్యవేదిక జాతీయ ప్రధాన కార్యదర్శి చీపురుపల్లి రాంప్రసాద్ బుర్రకథ కళాకారు వంకాయలపాటి రామదాసు, బీర్నిడి నాగేశ్వరరావు, సిద్దాల దానియేలు, కుంచం ఏసుదానం, పురాణం శ్రీను పాల్గొన్నారు.

**వినుకొండలో...**

పట్టణంలోని వైయస్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు వినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మ నాయుడు ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

**నరసరావుపేట టీడీపీ కార్యాలయంలో....**

అంబేద్కర్ చిత్ర పటానికి నరసరావుపేట నియోజక వర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ డాక్టరు చదలవాడ అరవింద బాబు నివాళులర్పించారు.బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు నిరుపమానమన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు గిద్దల వెంకటేశ్వర్లు, చింతిరాల బాలు,పెరికాల రాయప్ప, మల్లవరపు శ్యాం,మతంగి బంగారం,నూనె రాజు,శేషు, సుబ్బారావు,స్వర్ణ రమేష్,తాళ్లూరి రాజు, సల్మాన్, రామదాసు, అగస్టీన్,మరియదాసు, బాలకోటయ్య, ప్రసాద్,సురేష్,రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

పల్నాడు జిల్లా నరసరావుపేట పట్టణంలోని బుధవారం భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 67వ వర్ధంతి సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి పూలమాల చేశారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్‌సీపీ ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ నాయకులు, పలువురు పార్టీ నేతలు, పలు కార్పోరేషన్‌ల ఛైర్మన్‌లు, డైరెక్టర్లు, మండల కన్వీనర్లు, జడ్పిటిసి, వార్డు ఇన్చార్జిలు తదితరులు పాల్గొన్నారు.

**ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో..**

ఇండియన్ కరెన్సీపై డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్ర పటాన్ని ముద్రించాలని ఆంధ్ర ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు కాలువ రవి డిమాండ్ చేశారు. రాష్ట్రంలో వైసీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు నేరుగా నాగార్జున, ఎంపీ నందిగం సురేష్‌కు హెచ్చరికలు జారీ చేశారు. ప్రభుత్వంతో సంప్రదించి వెంటనే చర్యలు తీసుకోకపోతే ఆందోళన చేస్తామన్నారు. డాక్టర్ బి.ఆర్‌అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆంధ్ర ఎమ్మార్పీ ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మరియు అంబేద్కర్ ఆశయ సాధన సమితి జాతీయ అధ్యక్షులు కాల్వ రవి మరియు మాల మహానాడు రాష్ట్రఅధ్యక్షులు అన్నవరపు కిషోర్ ఆధ్వర్యంలో స్థానిక క్రిస్టియన్ పాలెం దగ్గరనుండి గడియార స్తంభం అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీగా పాదయాత్ర చేస్తూ ప్రారంభించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట అంబేద్కర్ ఆశయ సాధన కమిటీ మహిళా అధ్యక్షురాలు దొడ్డ ఇందిరా, బాపట్ల జిల్లా మహిళా అధ్యక్షురాలు అంజలి, రొంపిచర్ల పాస్టర్స్ ఫెలోషిప్ ప్రెసిడెంట్ కాల్వ ఏసు పాదం , ఐజాక్ పాల్ , ఇస్రేల్ , కర్లకుంట దయాకర్ , జమలయ్య తుంగపాడు,డేవిడ్ పాలపడు,ప్రియ కుమార్ కర్లకుంట, జ్యోతి విజయ కుమారి , దొడ్డ మరియదాసు , ముసుకు రవి పల్నాడు జిల్లా మాల మహానాడు అధ్యక్షులు బత్తుల రవి మాలమహానాడు వర్కింగ్ ప్రెసిడెంట్, బోమ్ము విజయ్ , జంగాల మహేష్ , కందుకూరి దాసు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**మాచర్ల టౌన్‌లో ...**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి మాచర్ల పట్టణంలో రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు, ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాచర్ల మున్సిపల్ చైర్మన్ మాచర్ల చిన్న ఏసోబు కాంగ్రెస్ పార్టీ మాచర్ల నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ యరమల రామచంద్రారెడ్డి, పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెరా దుర్గారావు, పల్నాడు జిల్లా ఓబీసీ మహిళా అధ్యక్షురాలు గంజర్ల లక్ష్మి, ఎస్.వి.జె.పి.పి.ఎస్ జాతీయ అధ్యక్షులు గురజాల అప్పారావు, పవర్ ఫౌండేషన్ అధ్యక్షులు జి.జే రావు, డి.బి.ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కుక్కముడి ప్రసాద్ లు పార్కు సెంటర్లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ అంటరానితనం కుల వివక్ష నిర్మూలనకు కృషి చేసిన వ్యక్తి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని, ఆర్థిక సామాజిక రాజకీయ మహిళా హక్కుల కోసం వారి అభ్యుదయ కోసం జీవితాన్ని ధారపోసిన మహనీయుడు అని అన్నారు. ఆయన ఆశయాలు, సిద్ధాంతాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకొని ముందుకు నడవాలన్నారు. కార్యక్రమంలో జీవి సత్యనారాయణ, వంగపాటి నాగరాజు, కొమ్ము కోటేశ్వరరావు, రాగిడి ప్రతాప్ జార్జి, మోషే, కడియం అన్నారావు, డాక్టర్ సాంబేలు శాంతి బాయ్, ఆయేషా సుల్తానా, మాచర్ల రామారావు, పిన్నిటి భవానీ, జక్రయ్య, మున్న , బాలకృష్ణ, విజయ, రమణ, నాగమ్మ, సాతులూరు కుమార్, వజ్రా నాయక్.
మాచర్ల వాసు, హరి పులి, సాంబశివరావు. నక్షత్రపు ప్రసాదరావు, మాచర్ల బాబు, భవాని శంకర్ తదితరులు పాల్గొన్నారు.



**చిలకలూరిపేటలో....**

డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా విడదల కుమారస్వామి ఆధ్వర్యంలో పట్టణంలోని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి రాజ్యాంగ నిర్మాత డా.బీ.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం నరసరావుపేట సెంటర్లోని బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు వున్నారు.

# నష్టపోయిన ప్రతి రైతును ఆదుకుంటాం: ఎమ్మెల్యే



పెద్దకూరపాడు మేజర్‌న్యూస్: మిచౌంగ్ తుపాను ప్రభావం పెదకూరపాడు నియోజకవర్గంపై ఎక్కువగా ఉందని పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు అన్నారు. మిచౌంగ్ తుపాను ప్రభావంతో అమరావతి మండలంలో నీట మునిగిన పంటలను అధికారులతో కలిసి పరిశీలించారు. పంట నష్టం అంచనాపై అధికారులకు పలు సూచనలు చేశారు. నరుకుళ్లపాడు, ఎండ్రాయి, మునుగోడు గ్రామల్లో పర్యటించిన ఎమ్మెల్యే నష్టపోయిన పంటలను పరిశీలించారు. రైతులను పరామర్శించారు. పంటలు ఇంకా నీటిలోనే ఉన్నాయని.. వరద తగ్గగానే అధికారులు పంట నష్టంపై అంచనాలు సిద్ధం చేస్తారని తెలిపారు. అమరావతి మండలంతో పాటు నియోజకవర్గంలోని ప్రతి మండలంలో పంట నష్టం అంచనాలు సిద్ధంచేయాలని అధికారులకు సూచించినట్టు చెప్పారు. ప్రకృతి ప్రకోపంతో నష్టపోయిన ప్రతి రైతును తమ ప్రభుత్వం ఆదుకుంటుందని స్పష్ట చేశారు. ప్రతి ఎకరాకు నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. పత్తి, మిరపతో పాటు కంది, పెసర, మినప పంటలకు ఎక్కువ నష్టం వాటిల్లినట్టు చెప్పారు. ప్రత్యామ్నాయ పంటలుగా శనగ వేసే రైతులకు వెంటనే విత్తనాలు అందించాలని అధికారులను ఆదేశించినట్టు చెప్పారు. పంట నష్టంతో పాటు మేడిగడ్డ వాగు పూడికతీతపై సీఎం వైఎస్ జగన్ గారి దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేస్తానన్నారు.

# తుఫాను బాధిత రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్: మీచాంగ్ తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని సీపీఐఏరియా కార్యదర్శి నాగభైరు రామ సుబ్బాయమ్మ డిమాండ్ చేశారు. బుధవారం చిలకలూరిపేట మండలంలోని మానుకొండవారిపాలెం, వేలూరులో పంట పొలాలను, పసుమర్రు, గుదేవారి పాలెంలోని జగనన్న కాలనీలను సీపీఐ, రైతు సంఘం నాయకులు పరిశీలించారు. నీటి మునిగిన పొలాలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. పంట చేతికొచ్చే సమయానికి తుఫాను భారీ వర్షాలతో పంటపొలాలు పూర్తిగా నీట మునిగి రైతులు చాలా నష్టపోయారని ఆరుగలం పండించిన పంట చేతికి వచ్చే సమయానికి ఇలా జరగడం బాధాకరమన్నారు. భారీ వర్షాలకు, ఈదురు గాలులకు నేలమట్టమయిన పంటలతో రైతులు కుంగిపోయారని ఆవేదన వ్యక్తంచేశారు. ఎటువంటి నిబంధనలు లేకుండా తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని కోరారు. వెంటనే నష్టపరిహారం అందజేయాలని, పూర్తిగా జలమయమైన లోతట్టు ప్రాంతాల ప్రజలకు పునరావాసం కల్పించి ప్రభుత్వం వారిని అన్ని విధాలుగా ఆదుకోవాలని, ఇళ్లు నష్టపోయిన వారికి పక్కా గృహాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. జగనన్న కాలనీలలో కనీస మౌలిక వసతులు లేకపోవడంతో ప్రజలు ఇక్కట్లు పడుతున్నారని, ఇళ్లు నిర్మించుకున్నవారికి రోడ్లు లేకపోవడంతో చెరువులను తలపించే నీటిలో ఉండాల్సి వస్తుందన్నారు. ఈకాలనీలో లబ్దిదారులైన ప్రజలకు వెంటనే మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతు సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షుడు తాళ్లూరి బాబురావు, ఏఐటీయసీ ఏరియా అధ్యక్షుడు పేలూరి రామారావు, రైతు సంఘం నాయకులు లక్షాధికారి, కొండలరావు, బొంతా భగత్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకి వెంటనే నష్టపరిహారం చెల్లించాలి

ఈపూరు మేజర్ న్యూస్:-మిచాంగ్ తుఫాన్ ధాటికి మండలంలో తీవ్రంగా నష్టపోయిన మిర్చి,పొగాకు, వరిరైతులకి ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి మారుతీ వరప్రసాద్,రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఉలవలపూడి రాము లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మండలం లోని కొచ్చర్ల, అగ్నిగుండాల,ఊడిజర్ల గ్రామాల లో మిఛాంగ్ తుఫాన్ దాటికి నష్టపోయిన పంట పొలాలను బుధవారం సిపిఐ, రైతు సంఘాల ప్రతినిధి బృందం తో కలిసి ఆయా గ్రామాలలోని పొగాకు, మిర్చి, అరటి, వరిపంటలను వారు పరిశీలించారు.ఈ సందర్భగా వారు మాట్లాడుతూ చేతికి వచ్చిన పంట నేలపాలైందని రైతులు దిగాలు పడి అల్లాడిపోతున్నారని ఆయా పంటలకు రైతులు లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టి పంటలు పండించిగా అకాల వర్షానికి పంట అంతా నేలపాలైందని తలలు పట్టుకుని కూర్చున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి కలెక్టర్ల సమావేశంలో మాట్లాడుతూ తుఫాను వల్ల ఏ రైతు కూడా నష్టపోకూడదన్నారని నష్టపోయిన రైతుల నష్టపరిహారాన్ని ప్రభుత్వం పైసాతో సహా చెల్లిస్తుందని చెప్పారని మరి ఈ తుఫాను వల్ల పల్నాడు జిల్లాలో వేలాది ఎకరాలు మిర్చి పొగాకు వరి కొన్ని ప్రాంతాల్లో పత్తి పంట కొన్ని వాణిజ్య పంటలు తీవ్రంగా నష్టపోయి రైతాంగం లక్షలాది రూపాయలు నష్టపోయారని ప్రభుత్వ యంత్రాంగం వెంటనే వ్యవసాయ అధికారులను పంట పొలాల లోకి పంపి నష్టం జరిగిన పంట పొలాలను అంచనా వేసి వెంటనే ప్రభుత్వానికి నివేదిక పంపి రైతాంగానికి నష్టపరిహారం వెంటనే చెల్లించాలని వారు కోరారు.వాణిజ్య అపరాల పంటలకు కూడా నష్ట పరిహారం అంచనావేసి చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. నియోజకవర్గం లో తుఫాన్ వల్ల నష్టపోయిన పంట పొలాల ను పరిశీలన వారిలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు, ఏరియా కమిటీ సభ్యులు ఎ పవన్ కుమార్ ,పి వెంకటేశ్వర్లు, బి మనోహర్ ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.



## మిర్చిపంటలను పరిశీలించిన ఉద్యానవన శాఖ అధికారి మోహన్



పిడుగురాళ్ల టౌన్, మేజర్ న్యూస్: మండలంలోని గుత్తికొండ, జూలకల్లు, పందిటివారిపాలెం మిర్చి పంటను పిడుగురాళ్ల ఉద్యానవనశాఖ అధికారి మోహన్ బుధవారం పరిశీలించారు. గత రెండు రోజులుగా మిచాంగ్ తుఫాన్ ప్రభావంతో ఉద్యాన పంటలు కొంతమేర నష్టం కలిగింది. మండల ఉద్యానవన అధికారి మోహన్ తన సిబ్బందితో మండలంలోని మిర్చి పంటలను పరిశీలించి రైతులకు తగు సూచనలను తెలిపారు. ఆయన రైతులతో మాట్లాడుతూ తుఫాన్ ప్రభావం వలన మిరప చెట్లు వద్ద నీరు నిలిచి తేమ అధికమై తెగుళ్లు సోకే ప్రమాదం పొంచి ఉందన్నారు. దీనికి ఒక లీటర్ నీటికి 10 గ్రా" యూరియా కలిపిన ద్రావణాన్ని వారానికి రెండుసార్లు పిచికారి చేసుకోవాలన్నారు. అనంతరం మెగ్నీషియం సల్ఫేట్, ఇనపదాతు తో పాటు సూక్ష్మ పోషకాలను మొక్కలకు అందించాల్సి ఉంటుందన్నారు. అలాగే మొక్కల సంరక్షణకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు .ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖ సిబ్బంది సాగర్ బాబు, జ్యోతి, దస్తగిరి, విజయ భాస్కర్ రైతులు పాల్గొన్నారు.

## తుఫాను బాధితులకు జనసేన పార్టీ సహాయక చర్యలు



చిలకలూరిపేట, మేజర్న్యూస్: తుఫాను కారణంగా గత రెండు రోజులుగా భారీ గాలులతో కూడిన వర్షాలు పడటంతో చిలకలూరిపేట పట్టణంలోని కొన్ని లోతట్టు ప్రాంతాల ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. అలాగే కొన్నిచోట్ల నీరు ఇళ్లల్లోకి చేరి ప్రజలు వంట చేసుకోవటానికి కూడా అవకాశం లేక పస్తులతో ఉంటున్న విషయాన్ని తెలుసుకున్న చిలకలూరిపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ ,ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రాజా రమేష్, మరియు జనసేన పార్టీ నాయకులు లోతట్టు ప్రాంతాల ప్రజల వద్దకు చేరి ప్రజలకు ఆహార పొట్లాలను అందించారు. ఎవరైనా వస్తారేమో సహాయం చేస్తారేమో అంటూ ఎదురుచూస్తున్న ప్రజలకు జనసేన పార్టీ మేమున్నామంటూ ఆపన్న హస్తం అందించారు. జోరు వానను, చలిని లెక్క చేయకుండా జనసేన కార్యకర్తలు సహాయచర్యలు అందించారు.

## పులిహార పంపిణీ



నరసరావుపేట మేజర్న్యూస్: రెండు రోజుల నుంచి రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపద్యంలో బుధవారం నరసరావుపేట పట్టణంలోని చంద్రబాబు నాయుడు కాలనీ పలు ప్రాంతాల్లో పర్యటించిన సమయంలో నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రామిశెట్టి కొండ ఆధ్వర్యంలో పులిహార పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు ఇంచార్జీ లు షేక్ గౌస్ , మల్లి , రామిరెడ్డి, దాసరి శీను, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## తుఫాను బాధితులకు పది వేలు తక్షణ సహాయం

నరసరావుపేట మేజర్న్యూస్: తుఫాను బాధితులకు రూ.10,000 తక్షణ సహాయం అందించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. బుధవారం తాడేపల్లి ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం నుంచి తుఫాను ప్రభావిత జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలనాడు జిల్లా కలెక్టర్ శివశంకర్ నరసరావుపేట కలెక్టర్ కార్యాలయం నుంచి పాల్గొన్నారు. ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఎవరూ కూడా ఆందోళన చెందాల్సిన పని లేదని భరోసా ఇచ్చారు ఎంత నష్టం వాటిల్లినా సరే ప్రభుత్వం ఆదుకుంటుందని స్పష్టం చేశారు. రేషన్ పంపిణీలో ఎలాంటి లోపం ఉండ కూడదని సూచించారు. పంటల రక్షణ, తడిసిన , రంగు మారిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని చెప్పారు. వాలంటీర్ల దగ్గర నుంచి పై స్థాయి ఉద్యోగుల వరకు సర్కార్ తోడుగా నిలుస్తందన్నారు. పల్నాడు జిల్లా కలెక్టర్ శివ శంకర్ మాట్లాడుతూ



మిచౌంగ్ తుఫాను వల్ల పంట పొలాల్లో నిలిచిన నీటిని త్వరితగతిన తొలగించుటకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

సమావేశానికి కలెక్టరేట్లోని శంకరన్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ శివశంకర్, ఎస్పీ రవిశంకర్రెడ్డి, జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ ఇతర జిల్లా అధికారులుకలసి పాల్గొన్నారు.

## డాక్టర్ బిఆర్.అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకువెళ్తతాం

నరసరావుపేట మేజర్ న్యూస్: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్తామని వైయస్సార్సీపి పార్టీ నాయకులు గజ్జల బ్రహ్మారెడ్డి అన్నారు. బుధవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూత మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఒక ప్రముఖ భారతీయ న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నేత, సంఘ సంస్కర్త. ఇతను అంటరానితనం, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశాడు. దివంగత మహానేత వైయస్సార్ అంబేద్కర్ ఆలోచనవిధానంతో పరిపాలించారన్నారు. అంబేద్కర్ ఆలోచించిన విధంగా ఎస్సి, ఎస్టి, బిసి, మైనారిటీల అభ్యున్నతి కోసం పనిచేస్తున్న వైయస్ జగన్‌కు అండగా నిలవాలని కోరారు. పేదరిక నిర్మూలనకోసం అంబేద్కర్



బాటలో ప్రభుత్వం ముందుకు వెళ్తోంద న్నారు. అంబేద్కర్ లక్ష్యాలను, ఆశయాలను ముందుకు తీసుకువెళుతున్న ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్‌దని అన్నారు. ఈ కార్యక్రమంలో రొంపిచర్ల జడ్పిటిసి పిల్లి ఓబుల్‌రెడ్డి, వైస్సార్ సీపీ పార్టీ నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

## డాక్టర్ అంబేద్కర్ ఛాయాచిత్ర ప్రదర్శన

నరసరావుపేట మేజర్ న్యూస్: 67వ వర్ధంతి సందర్భంగా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నరసరావుపేట కలెక్టర్ కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్పందన హాలులో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన పలనాడు జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన జీవిత చరిత్ర పై ఛాయాచిత్ర ప్రదర్శనను ఏర్పాటు చేసి ప్రజల్లో అవగాహన కల్పించడానికి చర్యలు చేపట్టడం జరిగింది అన్నారు. నవంబర్ 26వ తారీఖున రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాలలో ప్రియాంబుల్, ప్రాథమిక విధులపై బోర్డులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గాంధీజీ, జ్యోతిరావు పూలే నాయకుల ఆశయాలు అనుసరణీయమని వారి నుండి స్ఫూర్తి పొందవలసిన అవసరం ఉందన్నారు. రాజ్యాంగం ఏర్పాటులో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కృషి అభినందనీయం అన్నారు.

ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్, రెవిన్యూ అధికారి వినాయక సాంఘిక సంక్షేమ శాఖ అధికారి ఓబుల నాయుడు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమ అనంతరం డాక్టర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా అందరూ రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు.

## అన్నం పరబ్రహ్మం స్వరూపం.. అన్నదాత సుఖీభవ

వినుకొండ మేజర్న్యూస్: పట్టణంలోని పాత శివాలయంలో (పెద్ద పోస్ట్ ఆఫీస్ పక్కన) మాల, దీక్ష ధరించినటువంటి స్వాములకు 29వ రోజు మోతుకూరి శ్రీనివాసరావు, నల్లబోతుల శివరామయ్య, బొల్ల చంద్రశేఖర్ ,కొప్పురా కాంతారావు, పోకూరి శ్రీనివాసరావు,ఓట్ల వంశీకృష్ణ ,ఆధ్వర్యంలో సద్దిని ఏర్పాటు చేశారు, కోదండ రామస్వామి దేవాలయంలో వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు .అనంతరం స్వాములకు స్వయంగా సద్ది ని వడ్డించారు. మాల ధరించిన స్వాములకు సద్దిని ఏర్పాటు చేసిన దాతలకు కమిటీ వారు చాలువ కప్పి మేమేంటో అందజేసి ధన్యవాదాలు తెలియజేశారు. సద్దిని ఏర్పాటుచేసిన దాతలు మాట్లాడుతూ అన్ని దానాల్లో అన్నదానం ఎంతో గొప్పదని కార్తీక మాసంలో మాల ధరించిన స్వాములందరికీ సద్ది కార్యక్రమాన్ని ఏర్పాటు చేయటం చాలా సంతోషంగా ఉందని అవకాశం కల్పించిన అయ్యప్ప అన్నదాన కమిటీ కి ధన్యవాదాలు అన్నారు.

## పాండిచ్చేరి మాజీ ముఖ్యమంత్రి నారాయసామిని కలిసిన అట్లూరి



వినుకొండ మేజర్ న్యూస్: భారతదేశ పర్యటనలో భాగంగా పాండిచ్చేరి మాజీ ముఖ్యమంత్రి జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకులు నారాయ సామి ని గౌరవప్రదంగా కలిసి శాలువాతో మరియు కాంగ్రెస్ పార్టీ కండువాతో సత్కరించిన పలనాడు జిల్లా వినుకొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ అట్లూరి విజయ్ కుమార్. మాజీ ముఖ్యమంత్రి నారాయ సామి స్వగృహంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాలను అడిగి తెలుసుకుని పార్టీ బలోపేతానికి కృషి చేసే విధముగా అనేకమైన విషయాలను మమ్మల్ని అడిగి తెలుసుకోవడం జరిగింది ముఖ్యమంత్రి నేను త్వరలో విజయవాడ దుర్గమ్మ అమ్మవారి గుడిని దర్శించుకోవడానికి విజయవాడ వస్తానని అన్నారు, కార్యక్రమంలో అట్లూరి విజయ్‌కుమార్ స్నేహితులు, మిత్ర బృందం పాల్గొన్నారు.